PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 105 | విజయవాడ, గురువారం 16 నవంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 16 November 2023 | Rs

ప్రజలకు అభివాదం చేస్తున్న ఏచూరి, రాఘవులు, శ్రీనివాసరావు, గఫూర్, మధు, బాబురావు

కదం తొక్కిన ఎర్రదండు

విజయవాడలో ఎర్రదండు కదం తొక్కింది. అసమానతలు లేని అభివృద్ధి కోసం నినదించింది. పేదల పట్ల, వెనుకబడిన ప్రాంతాల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరసించింది. సిపిఎం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మహాప్రదర్శనకు, బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. రెడ్‌డ్రస్ వాలంటీర్లు, సిపిఎం నేతలు, ప్రజానాట్యమండలి కళాకారులతో కలిసి ప్రజానీకం మహాప్రదర్శనలో పాల్గొనడంతో విజయవాడ ఎర్రసముద్రంలా మారింది. ఎక్కడ చూసినా ఎర్రజెండాలే కనిపించాయి. హోరెత్తిన ప్రజల నినాదాలే వినిపించాయి. రెండునెలలుగా సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, సెమినార్లు, బస్సు యాత్రలు నిర్వహించి అభివృద్ధి చర్చల్లో ప్రజానీకాన్ని భాగస్వామ్యం చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి, దానికి అంటకాగుతున్న ప్రాంతీయ పార్టీల తీరును వారు ఎండగట్టారు. స్ఫూర్తిదాయకంగా సాగిన ప్రదర్శన అనంతరం బహిరంగ సభలో ప్రజాప్రణాళికను సిపిఎం నేతలు ఆవిష్కరించారు. ప్రజాప్రణాళిక సాధనకు ఉద్యమాలే మార్గమని, ఆ దిశలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

వివరాలు లోపలి పేజీల్లో

ప్రజారక్షణభేరీ బహిరంగ సభ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన మహాప్రదర్శనలో పదం పాడుతూ కదంతొక్కుతూ ముందుకు సాగుతున్న అశేష జనవాహిని

అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజా ప్రణాళికను విడుదల చేస్తున్న నాయకులు

బేరీజు వేసుకుని తీర్పు చెప్పండి

- టిడిపి, వైసిపి పాలన మధ్య తేడా గమనించండి
- వరికపూడిశెల ప్రాజెక్టు శంకుస్థాపన సభలో సిఎం జగన్

వరికపూడిశెల ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న సిఎం

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గత టిడిపి, నేటి వైసిపి పాలనను బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల సంగ్రామంలో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా మాచర్లలో మొదటి విడతలో రూ.340 కోట్లతో చేపట్టిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో సిఎం జగన్ ప్రసంగిస్తూ నమ్మకానికి, నయవంచనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. మోసాల చంద్రబాబును నమ్మగలమా? అని ప్రశ్నించారు. గత పాలనకు, తన పాలనకు బేరీజు వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. గతంలో చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, గత 53 నెలల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలను బేరీజు వేసుకోవాలని సూచించారు. 1995లో విజన్ 2020 అన్నారని, ఇప్పుడు విజన్ 2047 అంటున్నారని, ఆయన విజన్ అంతా తన సొంత మనుషుల కోసమే తప్ప, పేదలకు ఎటువంటి మేలూ జరగదని విమర్శించారు. సొంత నియోజకవర్గం కుప్పంకు 34 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా, కనీస అభివృద్ధి కూడా చేయలేదని, చివరికి తాగునీరు, సాగు నీరు తానే ఇచ్చానని తెలిపారు. చంద్రబాబు ప్రజలకు కల్లబొల్లి కబుర్లు చెబుతారని, ఆయనను నమ్మవద్దని కోరారు. 2014 నుంచి 2019 వరకు రైతు రుణ మాఫీ చేయలేకపోయారని, పొదుపు సంఘాల రుణాలను మొదటి సంతకంతోనే మాఫీ చేస్తానని చెప్పి చివరికి వారిని మోసగించారని విమర్శించారు. 'ఎ' గ్రేడ్, 'బి' గ్రేడ్ సంఘాలుగా ఉన్న పొదుపు సంఘాలను 'సి', 'డి'గా దిగజార్చారన్నారు. ఇంటికో ఉద్యోగం అన్నారని, కానీ ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. టిడిపి హామీలకు నాదీ పూచి అన్న పవన్ కల్యాణ్ ఆ తరువాత కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. అప్పట్లో ప్రధాని మోడీని కూడా వారి బృందంలో కలుపుకొన్నారని గుర్తు చేశారు. కేంద్రం నుంచి ఎటువంటి అనుమతులూ తేకుండానే 2019లో ఎన్నికలకు ముందు వరికపూడిశెల ప్రాజెక్టుకు అప్పటి మంత్రి నారా లోకేష్

మిగతా 6లో

గిరిజన యోధుడు బిర్సా ముండా

- అరకులోయలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభిస్తూ గవర్నర్

లోపలి పేజీల్లో...

పాలకొల్లులో 'టిడ్కో' టెన్షన్

- టిడిపి ఎమ్మెల్యే నిమ్మల అరెస్టు

కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 36 మంది బస్సు ప్రయాణికుల దుర్మరణం

కమ్యూనిస్టు యోధుడు శంకరయ్య కన్నుమూత

- ప్రభుత్వ లాంఛనాలతో చెన్నైలో నేడు అంత్యక్రియలు
- సిపిఎం ప్రగాఢ సంతాపం
- సిఎం స్టాలిన్ నివాళి

ప్రజాశక్తి- చెన్నై/ న్యూఢిల్లీ బ్యూరో

కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం సీనియర్ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఎన్.శంకరయ్య బుధవారం ఉదయం కన్నుమూశారు ఆయన వయసు 102 సంవత్సరాలు. ఆయన ఫ్లూ జ్వరం లక్షణాలతో మూడు రోజుల క్రితం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి అంతకంతకూ క్షీణించడంతో బుధవారం ఉదయం 9:30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని బసంత్ నగర్ శ్మశానవాటికలో పార్టీ అగ్రనేతల సమక్షంలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని సిపిఎం తమిళనాడు రాష్ట్ర కమిటీ ఎక్స్ (పూర్వ ట్విట్టర్)లో ట్వీట్ చేసింది. కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన శంకరయ్య 1967, 1977, 1980లలో మూడు సార్లు తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. పార్టీ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా 1995 నుంచి 2002 వరకు పనిచేశారు. 20 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలోకి ఉరికారు. 1941లో మదురైలోని అమెరికన్ కాలేజీలో చదువుతుండగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అరెస్టయ్యారు. 18 మాసాలు జైలు శిక్ష అనుభవించారు. అయితే ఆ కారాగార శిక్ష ఆయనలోని మనో స్థయిర్యాన్ని కొంచెం కూడా సడలించలేక పోయింది. జైలు నుంచి విడుదలైన వెంటనే మళ్లీ స్వాతంత్ర్యోద్యమంలోకి దుమికారు. బ్రిటిష్ ప్రభుత్వం మళ్లీ ఆయనను జైలులో పెట్టింది. స్వాతంత్ర్యం వచ్చాక కూడా ఆయన ఆందోళనల్లో పాల్గొన్నారు. మొత్తంగా ఆయన ఎనిమిదేళ్ల జైలు జీవితం గడిపారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ధీరుడు. 95 ఏళ్ల వయసులోనూ కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా సాగిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. శంకరయ్య భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం క్రోంపేటలోని ఆయన నివాసం నుంచి టి నగర్ (త్యాగరాయనగర్)లోని వైద్యరామన్ వీధిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉంచారు. ఆయన మృతికి సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో, కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

(మరిన్ని వివరాలు లోపలి పేజీల్లో)

ప్రపంచకప్ ఫైనల్లో టీమిండియా

- 50వ సెంచరీతో కింగ్ కోహ్లి కొత్త చరిత్ర
- సెమీస్‌లో న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో గెలుపు

ముంబయి: ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్లోకి భారతజట్టు దూసుకెళ్లింది. వాంఖడే స్టేడియంలో న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన సెమీఫైనల్లో భారతజట్టు 70 పరుగుల తేడాతో గెలిచింది. టీమిండియా నిర్దేశించిన 398పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ జట్టు 327 పరుగులకే పరిమితమైంది. టీమిండియా పేసర్ మహ్మద్ షమీ(7/57) మరోసారి అద్భుత బౌలింగ్‌తో మెరిసాడు. ఇక టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లి న్యూజిలాండ్‌పై 50వ సెంచరీని పూర్తి చేసుకొని పలు రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు కొట్టిన సచిన్ టెండూల్కర్(49) రికార్డును బ్రేక్ చేశాడు.

కింగ్ కోహ్లి 50వ సెంచరీని కేవలం 279 ఇన్నింగ్స్‌ల్లోనే పూర్తి చేయడం మరో విశేషం. అలాగే కోహ్లి ఒక వన్డే ప్రపంచకప్‌లో 8సార్లు 50కు పైగా పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డుపుటల్లోకెక్కాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్(7సార్లు) 50కు పైగా పరుగులు రికార్డును బ్రేక్ చేశాడు. అలాగే ఒక ప్రపంచకప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు(674) చేసిన బ్యాటర్ల జాబితాలోనూ విరాట్‌దే అగ్రస్థానం. ఇంతకుముందు సచిన్ టెండూల్కర్ 2003లో చేసిన 673 పరుగులు రికార్డును కోహ్లి ఈ వన్డే ప్రపంచకప్‌లో అధిగమించాడు.

చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దు

- హైకోర్టులో అదనపు ఎజి వాదన

ప్రజాశక్తి-అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టును కోరారు. స్కిల్ కేంద్రాల ఏర్పాటు పేరుతో నిధులను విడుదల చేయడం వెనుక అవినీతి కుట్ర దాగి ఉందని రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. ఆ కేంద్రాల ఏర్పాటు వ్యవహారంలో సీమెన్స్ సంస్థ 90 శాతం నిధులను ఖర్చు చేయక ముందే చంద్రబాబు ప్రభుత్వం తన వాటా కింద రూ.330 కోట్లను విడుదల చేసిందని తెలిపింది. గత ప్రభుత్వంలోనే ఈ స్కాం బట్టబయలు అయ్యిందని చెప్పింది. ఈ కేసులో నాటి సిఎం చంద్రబాబు పాత్ర ఉందని పేర్కొంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని, బెయిల్ ఇవ్వరాదని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. స్కిల్ కేసులో తనకు ప్రధాన బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు గురువారం కొనసాగిస్తామని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

- నేడు, రేపు వర్షాలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని సరిహద్దు ప్రాంతమైన తూర్పు మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బుధవారం వాయుగుండంగా మారింది. ఇది విశాఖకు ఆగ్నేయంగా 510 కిలోమీటర్లు, పారాదీప్ (ఒడిశా)కు దక్షిణ ఆగ్నేయంగా 650 కిలోమీటర్లు, పశ్చిమ బెంగాల్ దీఘాకు దక్షిణంగా 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ ప్రభావంతో రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలోని ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల పడొచ్చు. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా పలుచోట్ల సంభవించవచ్చు. దక్షిణ కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల పడొచ్చు. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా పలుచోట్ల సంభవించే అవకాశం ఉంది. రాయలసీమలో రాగల రెండు రోజులూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల పడొచ్చు. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా కొన్నిచోట్ల సంభవించే అవకాశముంది. ఇది మొదట వాయువ్య దిశగా, తదుపరి ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించి పశ్చిమ మధ్య బంగాళాఖాతం తీరప్రాంతం, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో తీవ్ర వాయుగుండంగా మరింత బలపడే అవకాశముంది. ఇది ఆ తరువాత దిశ మార్చుకొని పునరావృత దిశలో ఉత్తర ఈశాన్య దిశగా ఈ నెల 17న వాయువ్య బంగాళాఖాత ప్రాంతమైన ఒడిశా తీర ప్రాంతాలకు, 18న ఉత్తర ఒడిశా తీర ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్ తీరాలకు విస్తరించే అవకాశముందని ఉందని అధికారులు తెలిపారు.

నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో నెలకొన్న ఉపరితల ఆవర్తనం ఉత్తర శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మధ్య ట్రోపో ఆవరణం వరకు విస్తరించింది. ఉపరితల ద్రోణి ఉత్తర శ్రీలంక మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది.

35 మందితో ఎన్‌సిఇఆర్‌టి కమిటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విద్యను కాషాయీకరించే చర్యలను మోడీ ప్రభుత్వం ముమ్మరం చేసింది. 6-12వ తరగతి వరకు సామాజిక శాస్త్రాల సిలబస్‌లో తాను నిర్దేశించిన విధంగా మార్పులు చేర్పులు చేసేందుకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ద్వారా 35 మందితో ఒక కమిటీని బుధవారం ఏర్పాటు చేసింది. ఇప్పటికే పాఠ్యపుస్తకాల్లో ఇండియా బదులు భారత్ మాత్రమే ఉపయోగించాలని ఎన్‌సిఇఆర్‌టి ఆదేశించింది. చరిత్ర, భూగోళశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రం సిలబస్, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్‌ను అభివృద్ధి చేయడానికి 19 మందితో నేషనల్ సిలబస్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ (ఎన్ఎస్‌టిసి) పేరిట మరో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ రెండు కమిటీలకు కొనసాగింపుగా ఐఐటి గాంధీనగర్ విజిటింగ్ ప్రొఫెసర్ మిచెల్ డానినో అధ్యక్షతన కరిక్యులర్ ఏరియా గ్రూప్ (సిఎజి) నొకదానిని ఏర్పాటు చేసింది. ఎన్ఎస్‌టిసి వివిధ సబ్జెక్ట్ డొమైన్‌లలో కనీసం 11 సిఎజిలను ఏర్పాటు చేయాలని భావించింది. ఈ మేరకు ఎన్‌సిఇఆర్‌టి ఒక నోటిఫికేషన్ జారీ చేసింది.

విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన ప్రజారక్షణ భేరీ బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఏచూరి, రాఘవులు, శ్రీనివాసరావు, ఇతర నాయకులు

దేశానికి మోడీ పీడ

- వదిలించుకొనేందుకు ప్రజలు సిద్ధం కావాలి
- రాష్ట్రంలో బిజెపికి గులాంగిరీ చేసే వారిని ఓడించాలి
- ప్రజలకు అండ ఎర్ర జెండా
- ప్రజా ఉద్యమాలే ఎజెండా
- ప్రజారక్షణ భేరి బహిరంగసభలో వక్తల పిలుపు

దేశానికి, రాష్ట్రానికి పట్టిన బిజెపి, మోడీ పీడను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం పిలుపునిచ్చింది. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ఈ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఎవరు మద్దతిచ్చినా వారిని ఎన్నికల్లో ఓడించాలని ఉద్బోధించింది. ప్రజల పక్షమో, లేదంటే బిజెపి, మోడీ పక్షమో వైసిపి, టిడిపి, జనసేన తేల్చుకోవాలని డిమాండ్ చేసింది. తమ సొంత ఎజెండా, స్వప్రయోజనాల కోసం ప్రజలందరి ప్రయోజనాలను ఢిల్లీలో బిజెపి పెద్దల కాళ్లదగ్గర ఆ మూడు పార్టీలూ తాకట్టుపెట్టి సాష్టాంగపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రణాళిక రూపొందించామని, దానిపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, అమలు కోసం కలిసొచ్చే అందరినీ కలుపుకొని బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ప్రకటించింది. 'అసమానతలు లేని అభివృద్ధి కోసం' అన్న నినాదంతో 'ప్రజారక్షణ భేరి' పేరిట నెల రోజులుగా సిపిఎం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ కలుపుతూ మూడు బస్సు జాతాలను విజయవంతంగా పూర్తి చేసింది. జాతాల ముగింపు అనంతరం విజయవాడలో బుధవారం భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించింది. బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి సభా స్థలి సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం వరకు వేలాది మందితో సాగిన ర్యాలీ బెజవాడను ఎర్ర సముద్రం కావించింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఎస్ పుణ్యవతి, సీనియర్ నాయకులు పి మధు, కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, డి రమాదేవి, కె ప్రభాకర్‌రెడ్డి, వి వెంకటేశ్వర్లు, కిల్లో సురేంద్ర ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను సీతారాం ఏచూరి విడుదల చేశారు.

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఎర్ర జెండాతోనే దేశానికి రక్ష

లౌకిక ప్రజాస్వామ్యం రద్దు, దేశ సంపద లూటీ, సామాజిక న్యాయానికి తూట్లు, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం, మొత్తంగా రాజ్యాంగమే మోడీ పాలనలో ధ్వంసం అవుతోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఏమన్నారంటే... దేశ సమైక్యత, సమగ్రత ప్రమాదంలో పడింది. దేశ సంపద అదానీ, అంబానీ పరమవుతోంది. క్రోనీ కేపిటలిజం విశృంఖలమైంది. ఆర్థిక ఆత్మ సంతర్పణ జరుగుతోంది. పెద్ద పెద్ద వాగ్దానాల ప్రచారంతో ప్రజలను మోడీ భ్రమల్లో పెడుతున్నారు. జి20 దేశాల సదస్సులో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటోందంటున్నారు. ఐదవ స్థానంలో ఉన్న మనం 2027 నాటికి మూడవ స్థానంలోకి ఎవరు ఉన్నా వస్తాం. ఎవ్వరూ ఆపలేరు. మనకు ఉన్న 140 కోట్ల జనాభా ఆ పని చేస్తారు. కానీ తలసరి ఆదాయంలో ప్రపంచంలో మనం 147వ స్థానంలో ఉన్నాం. జి20 దేశాల్లో అట్టడుగున ఉన్నాం. మానవాభివృద్ధిలో చివరిలో ఉన్నాం. నిరుద్యోగంలోనూ అంతే. సామాజిక న్యాయం విషయానికొస్తే మహిళలపై ప్రతిరోజూ 49 దాడులు జరుగుతున్నాయి. ప్రైవేటు మైనింగ్ కోసం గిరిజనులపై దాడులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యం ఎక్కడుంది? బీమాకోరెగావ్ కేసులో ఏళ్లకు ఏళ్లు జైళ్లల్లో పెట్టారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేస్తున్నారు. గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా పని చేస్తున్నారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు పాస్ చేసిన బిల్లులను ఆపొద్దని సాక్షాత్తూ సుప్రీం కోర్టు చెప్పింది. కేరళకు కేంద్రం రూ.పది వేల కోట్లు బకాయిలు చెల్లించట్లేదు. ఈ రోజు మరణించిన తమిళనాడు పార్టీ నేత శంకరయ్యకు ఆ రాష్ట్ర యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ఇవ్వదలిస్తే గవర్నర్ సంతకం పెట్టలేదు. మీడియాపై దాడులు జరుగుతున్నాయి. ఇదీ మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, ఫెడరలిజం పరిస్థితి. ఎన్నికల కమిషన్ సైతం బిజెపికి అనుకూలంగా పని చేస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పిఎం కిసాన్ డబ్బులు రైతులకు వేయడం మొదలు పెట్టారు. రూ.23 వేల కోట్ల అభివృద్ధి పథకాలు ప్రకటించారు మోడీ. ఎన్నికల కోడ్ ఉల్లంఘన అయినా ఇసి పట్టించుకోలేదు. ఉచిత రేషన్ కూడా దగానే. గతంలో ఐదు కిలోలు ఫ్రీగా, మరో ఐదు కిలోలు సబ్సిడీపై ఇచ్చారు. ఇప్పుడు సబ్సిడీపై ఇచ్చే ఆహార ధాన్యాలను ఎత్తేశారు...

ఆ పార్టీలే సమాధానం చెప్పాలి

పదేళ్లల్లో బిజెపి ఈ రాష్ట్రానికి ఏం చేసిందో ఇక్కడి వైసిపి, టిడిపి, జనసేన ప్రజలకు సమాధానం చెప్పాలని ఏచూరి డిమాండ్ చేశారు... విభజన చట్టం తెచ్చే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర మద్దతు ఉండాలని చెప్పాం. మన్మోహన్‌సింగ్ ఐదేళ్లు ఇస్తామంటే, బిజెపి వెంకయ్యానాయుడు పదేళ్లన్నారు. పోలవరం, కడప స్టీల్ ఏమీ రాలేదు. పైగా వైజాగ్ స్టీల్‌ను కేంద్రం అమ్ముతోంది. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని నిలదీసి, ప్రజా ఉద్యమాలు నిర్మించి, ఒత్తిడి చేసే సత్తా ఒక్క ఎర్ర జెండాకే ఉంది. ఆ ఉద్యమాలకు అందరూ మద్దతివ్వాలి. బిజెపి ముందు సాగిలపడటానికి మోడీపై ప్రేమ అభిమానాలా, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంపై వ్యామోహమా? లేదంటే ఇ.డి., సిబిఐ, వస్తాయని భయమా? ప్రజల వైపో, మోడీ, ఆర్ఎస్ఎస్ వైపో తేల్చుకోవాలి. వామపక్షాలకు సీట్లు లేవు, వాటి పనైపోయిందంటున్నారు. మా శక్తి ఏమిటో కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించినప్పుడు చూశారు. ఇటీవలి నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, దానికి కమ్యూనిస్టులు ఇచ్చిన మద్దతే సమాధానం. అందుకే వామపక్షాల, ప్రజా ఉద్యమాల అవసరం దేశానికి ఉంది. మోడీని గద్దె దించాలంటే ప్రజా ఉద్యమాలు రావాలి. 'ఇండియా' బ్లాక్ మరింత బలోపేతం కావాలి. ఈ రాష్ట్రంలో కూడా మోడీ, ఆయనకు మద్దతిచ్చే పార్టీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాల కోసం ప్రజా ఉద్యమాల నిర్వహణకే ప్రజారక్షణ భేరి, ప్రజా ప్రణాళిక... అని చెప్పారు ఏచూరి.

బానిసత్వం వీడండి

రాష్ట్రానికి అన్యాయం, నష్టం చేసిన మోడీ సర్కారుకు ఇక్కడి బిజెపి, టిడిపి, జనసేన పల్లకీ మోస్తున్నాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతగా బానిసత్వం చేయడం దేనికని ప్రశ్నించారు... ఇక్కడేమో ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటారు, కసిగా తిట్టుకుంటారు. ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలకు పూల గుత్తులిచ్చి ప్రసన్నం చేసుకుంటారు. ఇక్కడ బిజెపికి ఉనికి లేకపోయినా దేశంలోనే అత్యంత బలంగా ఉంది. పాతిక మంది ఎంపిలు పార్లమెంట్‌లో బిజెపికి చెయ్యెత్తుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ముఖ్యమంత్రులు రాష్ట్రం కోసం కేంద్రాన్ని ఎదిరించి పోరాడారు. ఇప్పుడున్నంత అధ్వానం ఎప్పుడూ లేదు. పిరికిపందల్లా కాకుండా స్వతంత్రంగా వ్యవహరించలేరా? గాజాలో ఇజ్రాయెల్ ఊచకోత కోస్తోంది. మోడీ సర్కారు మద్దతిస్తోంది. ప్రతి ఏడాదీ జగన్ జెరూసలేం వెళతారు. కనీసం బిజెపి వైఖరిపై మాట్లాడరా? బిజెపి, మోడీ, అమిత్‌షా అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేసే దమ్ము జగన్‌కు ఉంటుందా? అయినా బిజెపిని టిడిపి ఒక్కమాట అనకుండా, పైపెచ్చు కృతజ్ఞతలు తెలుపుతోంది. సిగ్గు లేదా? బిసి గర్జన సభలో మోడీ మూడోసారి రావాలన్నారు పవన్ కళ్యాణ్. ఏం చేశారని రావాలి, ఆయన అందచందాలకు ముగ్ధులయ్యారా? రాబోయే ఎన్నికల్లో మోడీ పీడ వదిలించుకోవాలి. మోడీకి గులాం చేసే వారినీ ఓడించాలి...

ఎర్ర జెండా ఎదిరిస్తుంది

ప్రజలు, ప్రజా సమస్యలే ఎజెండాగా ఎర్రజెండా పని చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ... మాది ప్రజాపక్షం. ప్రజలకు అండగా నిలబడతాం. ప్రజా సమస్యలే లక్ష్యంగా ఉద్యమాలు నిర్మిస్తాం. నెల రోజులుగా నిర్వహించిన 'ప్రజా రక్షణ భేరి' బస్సు యాత్రల్లో ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రణాళిక ప్రకటించి, సాధన కోసం ప్రజలను విస్తృతంగా సమీకరిస్తాం. 'ప్రజారక్షణ భేరి' రాష్ట్రానికి దిక్సూచి. ప్రజా ప్రణాళికతో అసమానతలు లేని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమాలతో ఒత్తిడి తెస్తాం. రాష్ట్ర రూపు రేఖలు మారుస్తాం. వెన్నుపోటుకు సజీవ ఉదాహరణ మోడీ. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన ఢిల్లీలో బిజెపి వద్ద సాష్టాంగపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయి. ప్రజలను పట్టించుకోట్లేదు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అసెంబ్లీలోనూ అదే తీరు. మోడీ అదే సిపిఎం శాసనసభ్యులు ఉంటే పరిస్థితి వేరేగా ఉంటుంది. గతంలో ఎంత మంది ఉన్నారనే దానితో నిమిత్తం లేకుండా ప్రజల కోసం అసెంబ్లీలో పోరాడిన చరిత్ర ఉంది. అసెంబ్లీలో ఎర్రజెండా ప్రతినిధులుండాలి. కమ్యూనిస్టుల అవసరం ఉంది... సభా వేదికపై పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఆశీనులయ్యారు. తొలుత ఆహ్వానితులకు సిహెచ్ బాబూరావు స్వాగతం పలికగా, నగర నాయకులు డి కాశీనాథ్ వందన సమర్పణ చేశారు. సభకు ముందు ప్రజా నాట్యమండలి కళాకారులు, చిన్నారులు కళా ప్రదర్శనలిచ్చారు.

ఉద్యమాలతో ముందుకు..

- ప్రజారక్షణ భేరి సభలో వక్తలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై పోరాడటం ద్వారానే వారికి న్యాయం జరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. విజయవాడ సింగ్‌నగర్లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాట్లాడారు.

రాష్ట్రంలో ఎవరూ ప్రశాంతంగా బతకడం లేదు

- ఎం.ఏ.గఫూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో రాష్ట్రంలో ఎవరూ ప్రశాంతంగా బతకడం లేదని, కష్టాలు, ఇబ్బందులు, ఉపాధి లేమితో కుటుంబాలు గడవడమే ఇబ్బందిగా మారిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్ అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను పట్టించుకోని అసమర్థ పాలన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, పనులు లేక వేలమంది ప్రజలు వలసలు పోతుంటే వారికి ఉపాధి కల్పించాల్సిన సిఎం, వ్యవసాయశాఖ మంత్రి ఇంతవరకు ఉపాధి హామీ పనుల కల్పనపై దృష్టి పెట్టలేదని తెలిపారు. వర్షపాతం ఆధారంగా కరువును నిర్ధారించే పనికిమాలిన పాలకులు నేడు రాష్ట్రంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు జీతాలు లేవని, కేంద్రం ఇచ్చిన నిధులనూ స్థానిక సంస్థలకు ఇవ్వకుండా రాష్ట్రం వాడేసుకుందని తెలిపారు. స్కీము కార్మికులకు తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు ఇస్తామని నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పెంచలేదని విమర్శించారు. ప్రధాని మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగారని, ఒక్కరికీ న్యాయం చేయలేదని అన్నారు. ఆప్కాస్ పేరుతో మున్సిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, విఆర్ఎలు, విఆర్ఒలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కరికీ న్యాయం జరగలేదని తెలిపారు. జిపిఎస్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్‌జిఒలకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఒపిఎస్ స్థానంలో సిపిఎస్ తెచ్చారని, ఇప్పుడు తీసుకొచ్చిన జిపిఎస్ అన్యాయంగా ఉందని పేర్కొన్నారు. హక్కుల కోసం ధర్నాలు, ప్రదర్శనలు, నిరసనలు చేయడానికి కూడా ఈ ప్రభుత్వం అంగీకరించడం లేదని పేర్కొన్నారు. ఎవరికైనా ఓపికకు ఒక హద్దు ఉంటుందని, కార్మికవర్గం తిరగబడే పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. వారి తరపున పోరాడటం కమ్యూనిస్టుల హక్కని అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు ఇంతవరకు కమిటీ వేయలేదని, ఉన్న చట్టాలనూ కేంద్రం నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్రం వంతపాడుతోందని పేర్కొన్నారు. చట్టసభల్లో అధికారం కోసం కొట్టుకోవడం, తిట్టుకోవడం తప్ప ప్రజల గురించి చర్చలేకుండా పోయిందని పేర్కొన్నారు. కేంద్రం అన్యాయం చేస్తున్నా, అరెస్టు చేయించి జైల్లో పెట్టించినా నోరెత్తని చంద్రబాబు నాయుడు రాష్ట్ర హక్కులను ఏమి కాపాడుతారని ప్రశ్నించారు.

రాష్ట్రంలో ముదనష్టపు పాలన

- పి.మధు

రాష్ట్రంలో ముదనష్టపు పాలన సాగుతోందని, పరిశ్రమలు లేవని, ప్రాజెక్టులు పూర్తిచేయడం లేదని, రాజధాని అంశమే లేకుండా చేస్తున్నారని సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు అన్నారు.

బిజెపికి అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన ప్రజల బాధలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కరువు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల హక్కులను కాలరాస్తూ అక్కడి భూములను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహించారు. ఉపాధి లేదని, దేశంలో ఇప్పటి వరకు ఐదు లక్షల పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులకు పనిలేకుండా పోయిందని అన్నారు. రాష్ట్రంలో మోడీని ప్రశ్నించాల్సిన చంద్రబాబు జైలు నుండి విడుదల సమయంలో బిజెపికి అభినందనలు చెబుతున్నారని, ఇదెంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ద్రోహం చేస్తున్న బిజెపిని వెనకేసుకొస్తున్న చంద్రబాబు తీరు సరికాదన్నారు.

దేశానికి, రాష్ట్రానికి పట్టిన శని వదిలించాలి

- సిహెచ్ బాబురావు

దేశానికి, రాష్ట్రాలకు పట్టిన శని నరేంద్రమోడీ ప్రభుత్వమని, వదిలించుకునేందుకు ప్రజలు సన్నద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పేర్కొన్నారు. రాష్ట్రానికి నరేంద్రమోడీ ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసినా బిజెపిని ఎదుర్కోకుండా వైసిపి, టిడిపి, జనసేన అంటకాగుతుండటం సరైందికాదని అన్నారు. కేంద్రంపై పోరాడుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయిందని విమర్శించారు. ప్రజలను చైతన్యం చేసేందుకే సిపిఎం ప్రజారక్షణ భేరిని చేపట్టిందన్నారు. రాష్ట్రానికి పోలవరం, రాజధాని అమరావతి, ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ లాంటి హామీలను బిజెపి ప్రభుత్వం విస్మరించినా రాష్ట్రంలో వైసిపి, టిడిపి పోరాటం చేయకుండా మద్దతు తెలుపుతున్నాయని అన్నారు.

ఉత్తరాంధ్ర వెనుకబాటుకు పాలకులే కారణం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం

ఉత్తరాంధ్ర జిల్లాలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు కారణం పాలకులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లకాలంలో ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. తోటపల్లి, జంజావతి, తారకరామా ప్రాజెక్టుల్లో ఒక్క పైసా ఖర్చు చేయకపోవడం శోచనీయమన్నారు. తీర ప్రాంతాన్ని అంతా అదానీకి కట్టబెట్టి మత్స్యకారులకు, వృత్తిదారులకు ఉపాధిలేకుండా చేశారని విమర్శించారు. పైగా సామాజిక సాధికార యాత్ర పేరుతో ఎస్‌సి, ఎస్‌టిలను పూర్తిగా మోసం చేస్తోందని అన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళితులను హత్యచేసి డోర్‌డెలవరీ చేస్తే చర్యలు శూన్యమని అన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరిగితే ఒక్క కేసయినా పెట్టారా? అని ప్రశ్నించారు.

మహిళలకు న్యాయం మిథ్య

- ఎస్.పుణ్యవతి

కేంద్రంలో బిజెపి తీరువల్ల మహిళలకు న్యాయం జరగడం అనేది మిథ్యగా మారిందని, వారి హక్కులను పూర్తిగా హరించి వేస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి అన్నారు. చట్టసభల్లో మహిళలకు హక్కులు కల్పించకుండా ఎన్నికల్లో లబ్ధి కోసం మోసం చేస్తున్నారని అన్నారు. రాజకీయానికి అర్థం ఓట్లు, సీట్లు అని చెప్పే వారికి సిపిఎం భారీ ప్రదర్శన ఒక హెచ్చరిక అన్నారు. ఈ సందర్భంగా 'ఒక్కరోజైనా, ఒక్కనాడైనా కమ్యూనిస్టుగా బతుకు నేస్తమా' అనే పాటపాడి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. ప్రజలకు అనుకూలంగా ఉండే మీడియాను చూసినా, వామపక్ష భావాలను చూసినా బిజెపికి వెన్నులో వణుకుపుడుతుందని, న్యూస్ క్లిక్‌పై దాడి అందులో భాగమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే రెండుకోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తానని మోడీ చెప్పారని ఇద్దరికి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ రంగ కంపెనీలను నాశనం చేస్తూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతోందని అన్నారు. విశాఖ స్టీలును కాపాడుకోవడం కోసం వేయి రోజులుగా కార్మికులు పోరాడుతున్నారని, ఇదే స్ఫూర్తితో సాగితే ప్రైవేటీకరణను అడ్డుకోవచ్చని అన్నారు. దళితులను ఉద్ధరిస్తామని రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెబుతున్నా ఇప్పటికీ అనేక గ్రామాల్లో వారికి శ్మశానవాటికలు లేవని పేర్కొన్నారు.

మోడీకి చిత్తశుద్ధి లేదు

- డి రమాదేవి



మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లుపై, ఎస్‌సి వర్గీకరణపై ప్రధాని నరేంద్రమోడీకి చిత్తశుద్ధి లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి విమర్శించారు. ఈ పదేళ్లకాలంలో ఎస్‌సి వర్గీకరణపై ఏమి చేశారని మొసలి కన్నీరు కార్చారని ప్రశ్నించారు. బిల్కిస్‌బాను కేసులో నిందితులంతా జైలుశిక్ష నుండి ఎలా బయటకు వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆదివాసులు, దళితులు, వెనుకబడిన తరగతుల పేరుతో రాజకీయాలు చేస్తూ పెత్తందారులకు రాష్ట్ర ప్రభుత్వం సేవలు చేస్తోందని విమర్శించారు. దళితులపై నిజంగా చిత్తశుద్ధి వుంటే కోనేరు రంగారావు సిఫార్సులను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. అందరి మీద దాడులు చేసే కేంద్ర ప్రభుత్వ సంస్థలు.. పురందేశ్వరి ఫిర్యాదుపై మద్యం అక్రమాలపై ఎందుకు దాడులు చేయవని నిలదీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజాపోరాటాలను నిర్మించడమే పరిష్కారమని అన్నారు.

కరువును పూర్తిగా విస్మరించారు

- కె.ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం కరువును పూర్తిగా విస్మరించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో 350కి పైగా మండలాల్లో వర్షాభావంతో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటిదాకా కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం సరైందికాదన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూనే రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతులకు సమగ్ర పంటల బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతుల ఆత్మహత్యలను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలోని పాడిరైతులకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు.

ఎర్ర సైన్యం కవాతే జవాబు

- వి వెంకటేశ్వర్లు

దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని మాట్లాడేవారికి ప్రజా రక్షణభేరీ సందర్భంగా విజయవాడలో ఎర్రసైన్యం నిర్వహించిన కవాతే సరైన సమాధానమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అన్నారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలో లేకున్నా పోరాటాల ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. 2004లో పార్లమెంట్‌లో 63 మంది కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుల ద్వారానే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, గిరిజనులకు అటవీహక్కుల చట్టం, అసంఘటిత రంగకార్మికులకు సమగ్ర చట్టంతో పాటు ఎంతో కీలకమైన ఆహారభద్రతా చట్టాన్ని సాధించామని అన్నారు. పోలవరం కోసం సిపిఎం 20 రోజుల పాటు పాదయాత్ర చేసిందన్నారు. ఎక్కడైనా కష్టజీవులు కన్నీళ్లు తుడిచేది కమ్యూనిస్టులేనని అన్నారు.

అల్లూరి స్ఫూర్తితో ఉద్యమాలు

- కిల్లో సురేంద్ర



రాష్ట్రంలో ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర విమర్శించారు.

రాష్ట్రంలో 1,500 గిరిజన గ్రామాలు నాన్‌షెడ్యూల్ ప్రాంతంలో వున్నాయని ఆ గ్రామాలను కూడా షెడ్యూల్ ఏరియాలో చేర్చి ఐటిడిఎ ఫలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసులకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో వైఫల్యం చెందిన జగన్ ప్రభుత్వం అదానీ లాంటి వారు అటవీ సంపదను కొల్లగొట్టేందుకు ఏజెన్సీ ప్రాంతాల్లో జాతీయ రహదారులను నిర్మిస్తోందని విమర్శించారు.

ఎరుపెక్కిన బెజవాడ

- ప్రజారక్షణ భేరి సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- కిక్కిరిసిన నగర వీధులు
- వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనపై పూల వర్షం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ఎర్ర దండు కదలిరావడంతో బెజవాడ ఎరుపెక్కింది. అరుణ పతాక రెపరెపలతో కొత్తశోభనంతరించుకుంది. 'అసమానతలు లేని అభివృద్ధి కోసం ..' సిపిఎం ఇచ్చిన పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ప్రజానీకం భారీగా తరలివచ్చింది. ఎర్రచొక్కాలు.. ఎర్రచీరలు.. ఎర్రజెండాలతో నగర వీధులు బుధవారం కిక్కిరిసిపోయాయి. ఫుడ్ జంక్షన్ నుండి ప్రారంభమైన మహాప్రదర్శనలో వేలాదిమంది కదం తొక్కారు. ప్రభుత్వాల వివక్షను నిరసిస్తూ అభివృద్ధి కోసం నినదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసించారు. మహా ప్రదర్శనలో భాగంగా సాగిన రెడ్‌డ్రస్ వాలంటీర్ల కవాతు, ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు, విచిత్ర వేషాలు నగర ప్రజలను ఆకట్టుకున్నాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు వాటిని ఆసక్తిగా తిలకించడం కనిపించింది. పలు చోట్ల ప్రదర్శనలో పాల్గొంటున్నవారిపై నగరప్రజానీకం పూలవర్షం కురిపించింది. బిఆర్‌టిఎస్ రోడ్డులోని ఫుడ్ జంక్షన్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాకినేని బసవపున్నయ్య స్టేడియంకు మహా ప్రదర్శన చేరడానికి సుమారు గంటన్నర సమయం పట్టింది. మహాప్రదర్శన స్టేడియంకు చేరేటప్పటికే సభా ప్రాంగణం కిక్కిరిసి పోయింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజానీకం స్టేడియం బయట రోడ్లపైనే నిలబడాల్సివచ్చింది. వక్తలందరి ప్రసంగాలను ప్రజానీకం శ్రద్ధగా ఆలకించడం, కరతాళధ్వనులతో హర్షామోదాలు తెలియచేయడం విశేషం.

ఎర్రబెలూన్ల ఎగరవేతతో...

బుధవారం ఉదయం 11.15 గంటలకు బిఆర్‌టిఎస్ రోడ్ ఫుడ్ జంక్షన్ వద్ద ప్రదర్శన ప్రారంభమైంది. ర్యాలీ ప్రారంభ సూచికగా వాహనంపై నుంచి నేతలు ఎర్ర బెలూన్లకు ఎగురవేశారు. ఆ వెంటనే ప్రదర్శన అగ్రభాగాన ఎర్రజెండాలతో నిలిచిన 20 మంది రెడ్‌డ్రస్ యువతీ,యువకులు రెండువరసల్లో ముందుకు కదిలారు. ఆ తరువాత మహాప్రదర్శన భారీ బ్యానర్‌తో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రదర్శనలో నడిచారు. వీరి వెనుక సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు పి.మధు ఓపెన్ టాప్ వాహనంపై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు.అనంతరం ఎర్రదండు కదం ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రెడ్ డ్రెస్ వలంటీర్లు 30 మంది చొప్పున ఒక గ్రూపుగా కవాతు నిర్వహించారు. ఆ గ్రూపు నాయకుడు ఎర్ర జెండాను చేత పట్టుకుని గ్రూపు ముందు భాగాన నడిచారు. నాయకుని అనుసరిస్తూ ఎర్ర జెండా, ఖాకీ ప్యాంట్, టోపీతో పురుష వలంటీర్లు, ఎరుపు, తెలుపు పంజాబీ డ్రస్‌లు, ఎర్ర చీరలు, ఖాకీ టోపీలతో మహిళ వలంటీర్లు ప్రదర్శనలో ముందు భాగంలో నిలిచారు. వేలాదిమంది రెడ్‌డ్రస్ వాలంటీర్లు అత్యంత క్రమశిక్షణగా నిర్వహించిన ఈ కవాతు నగర ప్రజానీకాన్ని ఆకట్టుకుంది. వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాకారులు స్థానిక సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రదర్శనలు చేస్తూ కదిలారు. కోలాటాలు, నృత్యాలు, విచిత్రవేషాలు, తప్పెటగుళ్లతో కళాకారులు కదం తొక్కారు. వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన ప్రజానీకం మహా ప్రదర్శనలో భాగస్వాములయ్యారు. వీరిలో కూడా ముందు వరసలో మహిళలు నిలిచారు. తమతమ జిల్లాల బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఫుడ్ జంక్షన్, భగత్‌సింగ్ రోడ్డు, సత్యనారాయణపురం, గవర్నమెంట్ ప్రెస్, బుడమేరు వంతెన, సింగ్‌నగర్ ఫ్లైవోవర్, డాబా కొట్లు సెంటర్ మీదుగా సాగిన మహాప్రదర్శన మధ్యాహ్నం ఒంటిగంటకు సభా వేదిక ఏర్పాటు చేసిన సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపునయ్య స్టేడియంకు చేరింది. ప్రజలు ఇళ్లల్లో నుంచి వెలుపలకు వచ్చి భారీ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. భవంతులు, అపార్టుమెంట్లపైకి ఎక్కి ప్రదర్శనను చూశారు. పెన్షనర్లు, ఆటో వర్కర్లు, తాపీ, ముఠా వర్కర్లు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో కళారూపాలు

ర్యాలీ సాగుతుండగానే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం మహిళలు, విజయవాడ కళానగర్‌కు చెందిన చిన్నారులు కోలాటం ప్రదర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన కళాకారులు కొమ్ము కోయ డ్యాన్స్, కృష్ణా జిల్లా గన్నవరం నుండి తీన్‌మార్ బృందం, ఉయ్యూరు డప్పు కళాకారులు, శ్రీకాకుళం జిల్లా పలాస కళాకారులు తప్పిటగుళ్ల ప్రదర్శనలు ఇచ్చారు. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం కళాకారులు గురువయ్య వేషాలతో అలరించారు. అవినీతి, నిరుద్యోగం, కార్పొరేట్, మతోన్మాద భూతాల చేతిలో బందీ అయిన భరతమాతను సూచిస్తూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన చిన్నారులు, కొమ్ముబూర ప్రదర్శన ఇస్తూ ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ప్రాంత కళాకారులు, చిలకజోస్యం కళారూపాన్ని ప్రదర్శిస్తూ కృష్ణా జిల్లా కళాకారులు ర్యాలీలో ముందుకు సాగారు.

మంగళవారం రాత్రికే ..

సిపిఎం పిలుపుతో వివిధ జిల్లాల నుంచి రైళ్లు, ఆర్‌టిసి బస్సుల్లో ప్రజానీకం విజయవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజానీకం మంగళవారం రాత్రికే విజయవాడకు చేరుకున్నారు. విశాఖపట్నం ఉక్కునగరానికి చెందిన పార్టీ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ నుంచి విజయవాడకు 150 బైక్‌లతో ర్యాలీగా ప్రదర్శన వద్దకు చేరుకున్నారు.

మహాప్రదర్శనలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి, రాఘవులు, శ్రీనివాసరావు తదితర నాయకులు

ఉర్దూ అకాడమీ ఛైర్మన్ పదవీ కాలం పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ హెరియల్ నదీమ్ అహ్మద్ పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్ర ఛైర్మన్‌గా హెరియల్ నదీమ్ అహ్మద్ 2021 జులై 28న బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీకాలం 2023 జులై 27తో ముగిసింది. తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు మళ్లీ ఆయన్నే కొనసాగిస్తూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి ఎఎమ్‌డి ఇంతియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015, దీని బ్రాంచీలలో ఒకటైన: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ-520008. సిఐఎన్: యు65922టిఎన్2015పిఎల్‌సి10093, www.hindujahousingfinanace.com
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 8(5)& 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి అమ్మకపు ప్రకటన.
Date:16-11-2023.
[illegible]
... 29.26చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. సరిహద్దులు: షెడ్యూలు-ఎ: పూర్తి ల్యాండ్ సరిహద్దులు-1155 2/2 చ.గ.లు, తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ 120అ.లు, పడమర: అనుమోలు వెంకట లక్ష్మి నరసింహా రావు ఆస్తి 120-0అ.లు, ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్-86.9అ.లు, దక్షిణం: అనుమోలు కృష్ణం రాజు ఆస్తి-86.9అ.లు. షెడ్యూలు-బి: ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఈ ఫ్లాట్ & ఫ్లాట్ నం.జిఎఫ్-4 యొక్క ఉమ్మడి గోడ, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: అనుమోలు కృష్ణ రాజు ఆస్తి-86.9అ.లు.
తేది: 16.11.2023, ప్రదేశం: ప. గోదావరి జిల్లా, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి

ప్రజాశక్తి -వి.కోట (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో చిరుత పులి మృతి చెందింది. మంగళవారం రాత్రి నాయకనేరి అటవీ ప్రాంతంలో రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం పులిని ఢీకొందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతం తమిళనాడు పరిధిలోకి వస్తుందని, అక్కడి ప్రమాదాన్ని ఆంధ్ర వైపు మళ్లించేందుకు చిరుత మృతదేహాన్ని సరిహద్దులో పడేసి ఉంటారని పలమనేరు ఎఫ్ఆర్ఒ శివన్న తెలిపారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.
15.11.2023 ఇ-టెండర్ నోటీసు నం.419/డిఆర్ఎమ్/డబ్ల్యు/జిఎన్‌టి
PUB/1254
08.12.2023, 15.30 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు దిగువసంతకందారులు టెండర్లను ఆహ్వానించడమైనది.
క్ర.సం.:01, టెండర్ ఐడి : 2623 ఎస్ఆర్ డిఇఎన్/డిఇఎన్ : నార్త్, పని వివరణ : కెడిజిఎల్-విఎన్‌యుపి స్టేషన్ల మధ్య 133/5-6 కి.మీ. వద్ద 132/6-7 వద్ద ఎల్‌సి నం.85 మూసివేయడం వలన ట్రాఫిక్‌ను ఎల్‌సి నం.86 కి మళ్లించడం. సుమారు విలువ : రూ.1,16,69,712/-, బిడ్ సెక్యూరిటీ : రూ.2,08,400/-
క్ర.సం. : 02, టెండర్ ఐడి : 2624, ఎస్ఆర్ డిఇఎన్/డిఇఎన్ : నార్త్, పని వివరణ : బిఎమ్‌కెడి-పిజిఆర్ఎల్ స్టేషన్ల మధ్య 66/21-22 కి.మీ. వద్ద ఎల్‌సి నం.59 మూసివేయడం వలన ట్రాఫిక్‌ను ఎల్‌సి నం.58కి మళ్లించడం (ఆర్‌యుబి 58బి) సుమారు విలువ : రూ.2,33,42,814/-, బిడ్ సెక్యూరిటీ : రూ.2,66,700/-
క్ర.సం. : 03, టెండర్ ఐడి : 2625, ఎస్ఆర్ డిఇఎన్/డిఇఎన్ : నార్త్, పని వివరణ : జిఎన్‌టి-విజెఎ స్టేషన్ల మధ్య 19/5-7 కి.మీ. వద్ద ఎల్‌సి నం.246 ని మూసివేయడం వలన ట్రాఫిక్‌ను ఎల్‌సి నం.245 18/9-11 కిమీ. కి మళ్లించడం. సుమారు విలువ : రూ.2,25,03,847/-, బిడ్ సెక్యూరిటీ : రూ.2,62,500/-
1. ఇ బిడ్స్ ఆన్‌లైన్ సమర్పణ కొరకు చివరి తేది 08.12.2023, 15.30 గం. వరకు. వివరణాత్మక సమాచారం కొరకు వెబ్‌సైట్‌ని www.ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. ఏదైనా తదుపరి కమ్యూనికేషన్/సవరణ కొరకు ఇ పోర్టల్ www.ireps.gov.in ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది.
డివిజినల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంటూరు
A1731
తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL LIC HOUSING FINANCE LTD
డి.నెం.23బి-9-16/2, 1వ అంతస్తు, బి.పి.ఎలన ప్లాజా, త్రినాధ్ లైఫ్ స్టైల్ ఎదురుగా, ఆర్.ఆర్.పేట, ఏలూరు-534002.
డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద-జారీచేయబడిన నోటీసు)
(I) ఋణగ్రహీత పేరు : శ్రీ వినయ్ కుమార్ రెడ్డి ఆల (దరఖాస్తుదారు / హామీదారు), తండ్రి. ఆల చిన్న రెడ్డి, డి.నెం.78/బి, డి.నెం.3-178/128 దగ్గర, అగతవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, పెదకాకాని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522024.
(II) హౌసింగ్ లోన్ ఖాతా నెం. 720400000398 (ఏరియా ఆఫీస్ : ఏలూరు)
(III) చెల్లించవలసిన లోన్ బాకీ మొత్తము : రూ.18,16,635.71 పై (అక్షరాల పద్దెనిమిది లక్షల పదహారు వేల ఆరు వందల ముప్పై ఐదు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే) 01.09.2023 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలెను.
(IV) డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది : 31.08.2023
(V) షెడ్యూల్ ఆస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు, పెదకాకాని సబ్ రిజిష్టర్ ఇలాకా, పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.78/బి వద్ద గల 476.4 చ॥గ॥లు లేదా 398.3 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం నందు నివాసయోగ్యమైన ఆస్తి యొక్క అమ్మకం దస్తావేజు నెం. 984/2019 తేది.10.01.2019 ప్రకారం హద్దులు : తూర్పు : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : రంగవాజుల హరీష్ గారి ఆస్తి, పడమర : విజయ బిల్డర్స్ వారి ఆస్తి మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం : రంగవాజుల కళ్యాణ్ గారి ఆస్తి.
(ఇప్పటి నుండి సెక్యూర్డు ఆస్తి అని పిలువవలెను).
పైన చెప్పబడిన ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి నుండి ఇంటి ఋణం పొందియున్నారు. సదరు ఋణముకు పైన పేర్కొన్న ఆస్తిని ఈక్విటబుల్ తనఖా చేసియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను మరియు ఋణ ఒప్పందములను అనుసరించక మరియు సకాలంలో బకాయిలు చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. కావున ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తనఖా ఉంచిన ఆస్తి పై తగు చర్యల నిమిత్తము తిరుగు రశీదుతో ఉన్న రిజిష్టర్ పోస్టు ద్వారా తేది.31.08.2023 న డిమాండ్ నోటీసును పంపినారు. పంపించిన డిమాండ్ నోటీసు తిరిగి వచ్చినందున ఈ పత్రికా మూలకముగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. కావున సదరు ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా కాంట్రాక్టు రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము పైన తెలిపిన మొత్తం బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 15.11.2023 ప్రదేశం : ఏలూరు
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గిరిజన యోధుడు బిర్సా ముండా

- అరకులోయలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభిస్తూ గవర్నర్

అరకులోయ, అనంతగిరి రూరల్ (అల్లూరి జిల్లా), గుమ్మలక్ష్మీపురం (పార్వతీపురం మన్యం జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని రవ్వలగుడ క్రీడా మైదానంలో జన జాతీయ గౌరవ దివస్‌ను, వికసిత భారత్ సంకల్ప యాత్రను బుధవారం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. తొలుత గిరిజన స్వాతంత్ర యోధుడు బిర్సా ముండాకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, బ్రిటిష్ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదురొడ్డి బిర్సా ముండా పోరాడారని తెలిపారు. గిరిజన సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి జన జాతీయ గౌరవ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజును కూడా మనం స్మరించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల ప్రదర్శన కోసం ఏర్పాటు చేసిన మూడు వ్యాన్లను జెండా ఊపి గవర్నర్ ప్రారంభించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గిరిజన మహిళలకు వంటగ్యాస్ స్టౌ, సిలిండర్లను పంపిణీ చేశారు. గిరిజనులకు భూ హక్కు పత్రాలను అందించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన సమరయోధుల ఫొటో ప్రదర్శనను వీక్షించారు. ముందుగా గవర్నర్‌కు గిరిజన సంప్రదాయ థింసా నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, అరకు, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ శివశ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు మురళి, పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో...

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఇంకా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రత్యేక అధికారి శోబిత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి అరకులోయలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పొట్టిపాటి ఆదిశేషయ్య (56)కు రెండు ఎకరాల సొంత పొలం ఉంది. మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని ఈ ఖరీఫ్‌లో కంది, పత్తి పంటలను సాగు చేశారు. ఇందుకోసం దాదాపు రూ.మూడు లక్షలు అప్పులు చేశారు. తీవ్ర వర్షాభావంతో పంటలు దక్కలేదు. అప్పులు తీరే దారిలేక, రుణదాతల ఒత్తిడి తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆదిశేషయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి మండల కార్యదర్శి రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు.

పాలకొల్లులో 'టిడ్కో' టెన్షన్

టిడిపి ఎమ్మెల్యే నిమ్మల అరెస్టు

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్లు వెంటనే ఉచితంగా అందజేయాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు బుధవారం తలపెట్టిన వంటావార్పు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పెంకిళ్లపాడు టిడ్కో గృహాల వద్ద ఆందోళనకు ఎమ్మెల్యే నిమ్మల పిలుపునిచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఇంటిని బుధవారం తెల్లవారుజామునే పోలీసులు చుట్టుముట్టారు. టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వివాదానికి దిగడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

గృహనిర్బంధం నుంచి ఎమ్మెల్యే రామానాయుడు తప్పించుకొని పూలపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ పోలీసులు ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకుని పెనుగొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే ఇంటికి బయల్దేరిన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావును పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

వైసిపి శ్రేణులను అడ్డుకున్న పోలీసులు

టిడ్కో ఇళ్ల వద్ద వంటావార్పు కార్యక్రమానికి టిడిపి పిలుపునివ్వడంతో దానికి పోటీగా టిడ్కో ఇళ్ల వద్దే సభ నిర్వహించేందుకు వైసిపి సన్నద్ధమైంది. ఆందోళనకు అనుమతి లేదంటూ వైసిప శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో గోపీ సొమ్మసిల్లి పడిపోవడంతో ఆయనను చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. నరసాపురం డిఎస్‌పి మనోహరాచారి ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నాశాలై, సైదాపేట్, చెన్నై-600015, దీని బ్రాంచిలలో ఒకటైన: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008. సిఐఎన్:యు65922టిఎన్2015పిఎల్‌సి10093, వెబ్‌సైట్:. WWW.hindujahousingfinanace.com
అనుబంధం-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
ప్రదేశం: విజయవాడ తేది: 16 నవంబర్.2023
సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

HDFC BANK
We understand your world
రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి -400013 మరియు దీని యొక్క మరొక ఆఫీసు: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, మొదటి అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400 042.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన సమాచారం మరియు బహిరంగ ప్రకటన
దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్‌ల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీలకు సంబంధించి దిగువ విధంగా చూపబడినవి.
లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలింక్వెంట్ స్థితిలో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్టయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు అశ్రద్ధచేసి విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన [illegible]
... తనఖా పెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంకుకు రావాల్సిన బకాయి మొత్తం సరిపోక పోయినట్టయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీత పేరు	12 నవంబర్, 2023 నాటికి బకాయి మొత్తం	అమ్మకపు నోటీసు తేదీ
1	XXXX2278	యమ్మనూరు పెద్ద తితుప రెడ్డి	22,987.83	15 నవంబర్-23

తేది: 16-11-2023
ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్
సం/- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఫామ్ - జి
నాధి బయో ప్రాడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

క్ర.స.	సంబంధిత వివరాలు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు పాన్& సిఐఎన్/ఎల్ఎల్‌పి నెం.తోపాటు	మెసర్స్ నాధి బయో ప్రాడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ PAN: AADCN1222B CIN: U24232TG2009PTC064917
2.	రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా	యూనిట్ నెం.1203ఎ, 11వ అంతస్తు, లెవల్ 12, వాసవి ఎంపిఎం గ్రాండ్, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట్, ఎన్ఎ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500073.
3.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌సాల్వెన్సీ ప్రారంభం తేది	జూన్ 5, 2023 (ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ వారు 26 మే, 2023 తేదీన ఆదేశాలు జారీ చేశారు) సిపి (ఐబి) నెం.99/7/హెచ్‌డిబి/2022, 5 జూన్, 2023న ఇంటిరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారిచే స్వీకరించబడినవి
4.	యుఆర్ఎల్ వెబ్‌సైట్	https://nadhibio.com/
5.	మెజారిటీ స్థిరాస్తులు కేంద్రీకృతమై ఉన్న ప్రదేశం వివరాలు	తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలోని కల్లకుంట్ల గ్రామం
6.	ప్రధాన ఉత్పత్తులు/సేవలు యొక్క ప్రధానమైన ఇన్‌స్టాల్ చేయబడిన సామర్థ్యం	2.5 MW పవర్ ప్లాంట్ (గ్రేన్ ఆధారిత న్యూట్రల్ ఆల్కాహాల్ (ENA) ఇన్‌స్టాల్ చేయబడిన సామర్థ్యం 70కెఎల్ ప్రతి రోజులకు దీని యొక్క ఎక్సైజ్ లైసెన్స్‌తో పాటుగా 60 కెఎల్ ప్రతిరోజు.
7.	గత ఆర్థిక సంవత్సరం ప్రధాన ఉత్పత్తులు/సేవలు విక్రయించబడిన పరిమాణం మరియు విలువ	ఆడిట్‌చేసిన ఆర్థిక నివేదిక ఆ.సం 2021-22 గత అందుబాటులో ఉన్న ప్రకారం: పరిమాణం: ఎన్ఏఆర్ ఆపేరేషన్ల నుండి అవెన్యూ: రూ.94 కోట్లు
8.	ఉద్యోగులు/ వర్క్‌మెన్ యొక్క సంఖ్య	నిల్
9.	గత రెండు సంవత్సరాల నుంచి అందుబాటులో ఉన్న క్రెడిటార్ల యొక్క లిస్ట్ మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉంటుంది URL: www.t-ipe.com	తదుపరి వివరాలు వెబ్‌సైట్: www.t-ipe.com లో లిస్ట్‌చేసిన వివరణాత్మక ఇఓఐలో లభించును. or by E-mail: jain_cp@yahoo.com cirp.nadhibioproducts@gmail.com
10	కోడ్‌లోని సెక్షన్25(2)(హెచ్) ప్రకారం రిజల్యూషన్ అప్లికంట్స్ యొక్క అర్హత అందుబాటులో ఉండే యుఆర్ఎల్ www.t-ipe.com	ఎ. 31 మార్చ్, 2023 నాటికి కనీస నికర విలువ రూ.15 కోట్లు ఎ. ధరావత్తు రిఫండబుల్: రూ.50.00లక్షలు
11	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు చివరి తేది	02 డిసెంబర్, 2023
12	ఔత్సాహిక రిజల్యూషన్ దరఖాస్తుదారుల యొక్క ప్రొవిజనల్ లిస్ట్ జారీ తేదీ	05 డిసెంబర్, 2023
13	ప్రొవిజనల్ లిస్ట్‌కు అభ్యంతరాలు సమర్పణకు చివరి తేదీ	10 డిసెంబర్, 2023
14	సైట్ పరిశీలనకు కాలపరిమితి	11 డిసెంబర్, 2023 నుండి 15 డిసెంబర్, 2023
15	ఔత్సాహిక రిజల్యూషన్ దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేది	20 డిసెంబర్, 2023
16	ఔత్సాహిక రిజల్యూషన్ దరఖాస్తుదారులకు రిజొల్యూషన్ ప్లాన్స్ కొరకు ఇన్ఫర్మేషన్ మెమోరండం, ఎవల్యూషన్ మ్యాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది	26 డిసెంబర్, 2023
17	రిజొల్యూషన్ ప్లాన్స్ సమర్పించుటకు చివరి తేది	25 జనవరి, 2024
18	ఆసక్తి వ్యక్తీకరణ సమర్పణకు ప్రాసెస్ ఇ-మెయిల్ ఐడి	cirp.nadhibioproducts@gmail.com

సం/- చంద్ర ప్రకాష్ జైన్
పూర్తి కాలపు డైరెక్టర్
మెసర్స్ ట్రూ IPE ప్రయివేట్ లిమిటెడ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ కొరకు
IBBI NO. IBBI/IPE-0151/IPA-1/2023-24/50052
సంప్రదించాల్సిన చిరునామా:
ట్రూ IPE ప్రయివేట్ లిమిటెడ్-6-3-244/5 శారదా దేవి వీధి, ప్రేమ్ నగర్, హైదరాబాద్-500004
మెసర్స్ నాది బయో ప్రాడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ తరపున
తేది:16-11-2023
ప్రదేశం: హైదరాబాద్

సంపాదకీయం

దిగ్భ్రాంతికరం

హైదరాబాద్ బజార్‌ఘాట్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం దిగ్భ్రాంతికరం. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా, మరో 21 మందిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, డిఆర్‌ఎఫ్ బృందాలు అతి కష్టంమీద కాపాడగలిగాయి. సకాలంలో స్పందించారు కాబట్టి వారి ప్రాణాలైనా దక్కాయి. ఒక వ్యాపారవేత్తకు చెందిన నాలుగు అంతస్తుల ఈ భవనంలో సెల్లార్‌లో ప్రారంభమైన మంటలు నిమిషాల వ్యవధిలోనే నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు ఈ స్థాయిలో చెలరేగడానికి, సెల్లార్లో అక్రమంగా రసాయనాలు నిలువచేయడమే కారణమని చెబుతున్నారు. ఈ అక్రమ నిలువల గురించి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు చెబుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. ప్రమాదం అనంతరం నిర్వహించిన దర్యాప్తులో రసాయనాలను నిలువ ఉంచడానికి ఒక చోట లైసెన్స్ పొంది వేరువేరు చోట్ల నిలువ ఉంచినట్లు తేలిందని సమాచారం. ప్రమాదకరమైన రసాయనాలను జనావాస ప్రాంతాల్లో నిలువ చేయడం చట్ట ప్రకారం నిషేధం. అయితే, ఆ చట్టాన్ని అమలు చేయడంలో అధికార యంత్రాంగపు చిత్తశుద్ధే ప్రశ్నార్ధకం. ఆ పరిశ్రమ నిర్వాహకులతోనో, వ్యాపారవేత్తలతోనో ఉన్న సంబంధాలో, రాజకీయ నాయకుల నుండి వచ్చే ఒత్తిళ్లో కారణమేదైనా చూసీచూడనట్లు వ్యవహరించడానికి అధికారులు అలవాటుపడ్డారు. హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డు లోపల రెడ్, ఆరెంజ్ విభాగంలో సుమారు 1350 ప్రమాదకరమైన పరిశ్రమలు ఉన్నట్లు అంచనా. వీటిని నగర శివార్లకు తరలించాలన్న ప్రతిపాదన ఏళ్ల తరబడి ఉంది. అయినా, ఆచరణలోకి రాకపోవడానికి కారణమేమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందుకే భాగ్యనగరంలో ఏడాదికేడాదికి ఈ తరహా ప్రమాదాలు జరుగుతున్నాయి. 2021లో 139, 2022లో 236 అగ్నిప్రమాదాలు జరగ్గా ఈ ఏడాది ఆగస్టు నాటికే 132 ప్రమాదాలు నమోదయ్యాయి. గత ఏడాదన్నర కాలంలో ఒక్క హైదరాబాద్ ప్రాంతంలోనే ఐదు ఘోర ప్రమాదాలు జరగ్గా 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సికింద్రాబాద్‌లోని ఒక గోడౌన్‌లో గత ఏడాది జరిగిన అగ్ని ప్రమాదంలో 11 మంది బీహార్ వలస కూలీలు బుగ్గి అయ్యారు. సికింద్రాబాద్ రూబీ హోటల్ సెల్లార్లో గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన దుర్ఘటనలో 8 మంది మృతి చెందారు. సికింద్రాబాద్‌లోనే ఒక స్పోర్ట్స్ షాపులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు బీహారీయులు మరణించారు. ఈ ప్రమాదాన్ని నియంత్రించేందుకు అగ్నిమాపక సిబ్బంది పది గంటలపైగా శ్రమించాల్సి వచ్చింది. ఆరుగురిని బలిగొన్న స్వప్నలోక్ దుర్ఘటన మరొకటి. ఇలా చెప్పుకుంటే పోతే ఈ జాబితాకు అంతు ఉండదు.

ఈ దుస్థితి ఒక్క హైదరాబాద్ నగరానికే పరిమితం కాదు. కరోనా సమయంలో విజయవాడలోని ఒక హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం గుర్తుండే ఉంటుంది. బెంగళూరు నగరంలో ఈ ఏడాది అక్టోబర్ 19వ తేది వరకు 2,289 అగ్ని ప్రమాదాలు జరిగాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ప్రమాదాల సంఖ్య 12 శాతం ఎక్కువ. దేశ రాజధాని నగరం ఢిల్లీలో గత ఏడాది 16,500 అగ్ని ప్రమాదాలు జరగగా 82 మంది ప్రాణాలు కోల్పోయారు. ముంబాయి, చెన్నై నగరాల్లో కూడా గత ఏడాదితో పోలిస్తే అత్యధిక ప్రమాదాలే చోటుచేసుకున్నాయి. వీటిలో అత్యధిక భాగం అపార్ట్‌మెంట్లు, రెస్టారెంట్లు, అనుమతి లేకుండా జనావాస ప్రాంతాల్లో నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లే కారణమని ఈ అన్ని నగరాల్లో అగ్నిమాపకశాఖ అధికారులు ఈ ఏడాది విడుదల చేసిన నివేదికల్లో పేర్కొన్నారు. చెన్నై నగరంలో సెప్టెంబర్‌లో విడుదల చేసిన నివేదికలో వందలాది అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాల్లో నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్‌బిసి) ప్రకారం అగ్ని ప్రమాదాలు ఎదుర్కోవడానికి అవసరమైన ఏర్పాట్లు లేవని పేర్కొన్నారు.

నగరీకరణ పెరుగుతున్న కొద్దీ ఇటువంటి ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించాలి. నగరపాలక సంస్థ, అగ్నిమాపక శాఖ, పోలీసు అధికారులతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి. ఒకటి, రెండు రోజుల హడావిడి కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు ప్రారంభించాలి. ఆ మేరకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించాలి. అప్పుడే భద్రమైన నగర జీవనం సాధ్యమవుతుంది.

మహనీయుల మాట



నియంతల మీద, నిరుద్యోగుల మీద, లాకౌట్ల మీద, యుద్ధాల మీద గొంతెత్తేందుకు కళాకారులకు హక్కు లేదని, అది రాజకీయాలకే ఉందనడం మూర్ఖత్వం. అణగదొక్కాలనుకునేవారు ఇలాంటి తలతిక్క వాదం చేస్తారు.

- కొడవటిగంటి కుటుంబరావు,
ప్రసిద్ధ రచయిత

గవర్నర్ల ఒంటెత్తు పోకడలను అరికట్టాలి

వ్యాఖ్య

చట్టసభలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్లు తొక్కిపట్టడం ద్వారా సమాఖ్యవాదం, ఎన్నికైన రాష్ట్రాల శాసనసభల అధికారాలు దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇందుకు అనుసరిస్తున్న అనేక మార్గాల్లో ఇదొకటి.



రాజ్యాంగ నిబంధనల ప్రకారం, రాష్ట్రాల చట్టసభలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చాలంటే వాటికి గవర్నర్ ఆమోద ముద్ర వేయాల్సి వుంటుంది. రాజ్యాంగంలోని 200వ అధికరణ ప్రకారం, చట్టసభ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ తన ఆమోదం తెలియజేయవచ్చు. లేదా అది ద్రవ్య బిల్లు కాకపోతే నిలుపు చేయవచ్చు. లేదా ఈ బిల్లు హైకోర్టు న్యాయ సమీక్ష అధికారానికి ముప్పు కలిగించేదిగా ఉందనో లేదా చిన్నబుచ్చుతోందనో అనుకుంటే ఆ ప్రతిపాదిత బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం కొంత కాలం నిలిపివుంచవచ్చు.

గవర్నర్ బిల్లుకు తన ఆమోదం తెలియచేయకుండా నిలుపు చేయాలనుకున్న పక్షంలో ఆ బిల్లును పున:పరిశీలించాలని అసెంబ్లీని కోరుతూ ఒక సందేశాన్ని జోడించి వెనక్కి పంపాలి. లేదా బిల్లుకు నిర్దిష్ట నిబంధనలు, సవరణలు ఏవైనా చేయాలనుకుంటే సూచించవచ్చు. ఒకవేళ ఆ బిల్లును అసెంబ్లీ తిరిగి పరిశీలించి మళ్ళీ ఆమోదించి పంపితే తన సమ్మతిని తెలపకుండా గవర్నరు ఇక ఎంతమాత్రం నిలుపుచేయరాదు. అంటే, దీనర్థం రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి అయిన గవర్నర్ ప్రజలచే ఎన్నికైన చట్టసభ పరిశీలించి తీసుకున్న నిర్ణయాన్ని తప్పనిసరిగా ఆమోదించాలి.

మోడీ ప్రభుత్వ హయాంలో, ప్రతిపక్ష ప్రభుత్వాలు వున్న రాష్ట్రాల్లో అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలియచేయకుండా గవర్నర్లు జాప్యం చేస్తూ మొత్తంగా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నారు. కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, అసెంబ్లీ ఆమోదించిన 8 బిల్లులను ఆమోదం తెలపకుండా తొక్కిపట్టారు. వాటిలో మూడు బిల్లులు రెండేళ్ళ నుండీ అలాగే పెండింగ్‌లో పడి ఉన్నాయి.. తమిళనాడులో, గవర్నర్ ఆర్.ఎన్.రవి 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా నిలిపివుంచారు. పంజాబ్‌లో, గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడు బిల్లులను తొక్కిపట్టారు. ఆమోదం తెలపకుండా అట్టిపెట్టుకున్న వాటిలో ప్రజారోగ్యం, వైస్ ఛాన్సలర్ల నియామక పద్ధతులు, ఉన్నత విద్య, లోకాయుక్త, సహకార సంఘాలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

> **కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, అసెంబ్లీ ఆమోదించిన 8 బిల్లులను ఆమోదం తెలపకుండా తొక్కిపట్టారు. వాటిలో మూడు బిల్లులు రెండేళ్ళ నుండీ అలాగే పెండింగ్‌లో పడి ఉన్నాయి.. తమిళనాడులో, గవర్నర్ ఆర్.ఎన్.రవి 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా నిలిపివుంచారు. పంజాబ్‌లో, గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడు బిల్లులను తొక్కిపట్టారు. ఆమోదం తెలపకుండా అట్టిపెట్టుకున్న వాటిలో ప్రజారోగ్యం, వైస్ ఛాన్సలర్ల నియామక పద్ధతులు, ఉన్నత విద్య, లోకాయుక్త, సహకార సంఘాలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.**

తొలుత గవర్నర్ నిష్క్రియాపరత్వంపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ తర్వాత కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దానినే అనుసరించాయి.

> **బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్ నిరవధికంగా జాప్యం చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పించడం లేదు. పైగా 'సాధ్యమైనంత త్వరగా' అన్న పదం ఉపయోగించారంటేనే అనవసరమైన జాప్యం వుండకూడదన్నది స్పష్టమవుతోంది. వాస్తవానికి, 2020లో కేశం మేఘా చంద్ర సింగ్ కేసులో జస్టిస్ రోహింగ్టన్ నారిమన్ ఇచ్చిన తీర్పు ప్రకారం సహేతుకమైన సమయం అంటే మూడు మాసాలని పేర్కొన్నారు.**

"చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సుపరిపాలనతో సహా మన రాజ్యాంగం మౌలిక సూత్రాలను, పునాదులను నాశనం చేసేలా గవర్నర్ వ్యవహార శైలి వుంది. బిల్లుల ద్వారా అమలు చేయాలని భావిస్తున్న సంక్షేమ చర్యలకు సంబంధించి ప్రజల హక్కులను హరించేలా వుంది." అని స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కేరళ ప్రభుత్వం పేర్కొంది.

రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఏ బిల్లునూ వీటో చేసేందుకు గవర్నర్‌కు ఎలాంటి విచక్షణాధికారాన్ని రాజ్యాంగం కల్పించలేదు. అయితే, బిల్లును ఆమోదించే విషయంలో గవర్నర్‌కు ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని కూడా రాజ్యాంగంలోని 200వ అధికరణ విధించలేదు. 'సాధ్యమైనంత త్వరగా' అనే పదాలను మాత్రమే ఉపయోగించింది. కానీ, గవర్నరు 'పాకెట్ వీటో' (ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయకుండా అలా తొక్కిపట్టి ఉంచడం)ను ఉపయోగించి. బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారు.

గవర్నర్ పది బిల్లులకు ఆమోద ముద్ర వేయలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలుత సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. గవర్నర్ ఆమోదం కోరుతూ పంపిన బిల్లులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపాలని, అంతేకానీ, రాష్ట్రాల అసెంబ్లీలు నిరవధికంగా వేచి వుండేలా వాటిని ఊరికే పెండింగ్‌లో పెట్టవద్దని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహలతో కూడిన బెంచ్ ఏప్రిల్ 23న స్పష్టంగా ఆదేశించింది.

అయితే, సుప్రీంకోర్టు జారీ చేసిన ఈ ఆదేశాలు కేరళ, తమిళనాడు, పంజాబ్ గవర్నర్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపినట్లు కనిపించడం లేదు.

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన తర్వాత మాత్రమే గవర్నర్లు పని చేయడం ఆరంభించరాదని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను విచారించే సందర్భంగా నవంబరు 6వ తేదీన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. తాము ఎన్నికైన ప్రజా ప్రతినిధులం కాదన్న వాస్తవాన్ని గవర్నర్లు మరిచిపోరాదని కూడా ఆయన పేర్కొన్నారు. పంజాబ్ పిటిషన్‌తో పాటుగా కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లు కూడా నవంబరు 10న విచారించడానికి ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు.

రాజ్యాంగంలోని 200వ అధికరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి ఈ రాష్ట్రాల గవర్నర్లు నిరాకరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్ నిరవధికంగా జాప్యం చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పించడం లేదు. పైగా 'సాధ్యమైనంత త్వరగా' అన్న పదం ఉపయోగించారంటేనే అనవసరమైన జాప్యం వుండకూడదన్నది స్పష్టమవుతోంది. వాస్తవానికి, 2020లో కేశం మేఘా చంద్ర సింగ్ కేసులో జస్టిస్ రోహింగ్టన్ నారిమన్ ఇచ్చిన తీర్పు ప్రకారం సహేతుకమైన సమయం అంటే మూడు మాసాలని పేర్కొన్నారు.

ఎన్నికైన ప్రజా ప్రతినిధి అధికారాలను గవర్నర్ ఉపయోగించలేరని, రాజ్యాంగం ప్రకారం ఈ విషయంలో ఆయనకు విచక్షణాధికారాలు లేవని సుప్రీం కోర్టు ఇప్పటి వరకు చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై గవర్నర్ ఒక నిర్ణయం తీసుకోవడానికి సహేతుకమైన సమయం అంటే ఎంత అనేది నిర్వచించాల్సిన బాధ్యత సుప్రీం కోర్టుదే.

మోడీ ప్రభుత్వ హయాంలో ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీ అధికారాలను పట్టించుకోకుండా గవర్నర్లు యథేచ్ఛగా వ్యవహరించే పద్ధతికి ఇక స్వస్తి పలకాల్సి వుంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

అదే ముఖం..అవే ఆయుధాలు.. అవే సమస్యలు..

విమర్శ

గత ఇరవై ఏళ్లుగా (పదిహేను నెలలు మినహా) బిజెపి పాలనలో వున్న మధ్యప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నిరుద్యోగం, అధిక ధరలు. రాష్ట్ర జనాభాలో మూడింట ఒక వంతు మంది పేదలు. అంతకుముందు మధ్యప్రదేశ్ భారీ పారిశ్రామిక నగరాలకు ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం ఐటీతో సహా కొత్త తరహా పరిశ్రమల విషయంలో మధ్యప్రదేశ్ చాలా వెనుకబడి ఉంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో మధ్యప్రదేశ్ చాలా అధ్వాన స్థితిలో ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు సైతం ధృవీకరిస్తున్నాయి. వ్యవసాయ రంగంలోనూ సంక్షోభం తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని బిజెపి అనుకూల మీడియా కూడా దాచలేకపోతోంది.

వీటన్నింటికీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను బాధ్యులను చేసి... ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సారథిగా కొనసాగించేందుకు బిజెపి మొదట ప్రయత్నించింది. ఎన్నికల ప్రకటనకు ముందు నిర్వహించిన ర్యాలీల్లో చౌహాన్ పేరు ప్రస్తావించకుండా బిజెపి తప్పించుకుంది. ముగ్గురు కేంద్ర మంత్రులు, నలుగురు ఎంపీలు అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులుగా నిలిచారు. కానీ ప్రచారం ఊపందుకునే కొద్దీ...రాష్ట్రంలోని బిజెపి నాయకులలో సాపేక్షంగా ఎక్కువ ప్రజాదరణ పొందిన చౌహాన్‌ను పక్కన పెట్టడం వల్ల...తమకు నష్టం కలుగుతుందని బిజెపి గ్రహించింది. అప్పుడు చౌహాన్‌ను కూడా తెరపైకి తేకతప్పలేదు. ఎప్పటిలాగే, ప్రజా సమస్యలపై ఇప్పటికే ఉన్న అసంతృప్తిని అధిగమించడానికి బిజెపి హిందూత్వ ప్రచారంపై ఆధారపడుతున్నది. రామ మందిర నిర్మాణాన్ని, ముస్లిం వ్యతిరేక వైఖరులను విజయాలుగా చూపేందుకు వెనుకాడదు. మధ్యప్రదేశ్‌లో మరోసారి బిజెపి గెలిస్తే అయోధ్య లోని రామమందిరానికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని హోంమంత్రి అమిత్ షా ఇటీవల జరిగిన ప్రచార సభలో ప్రకటించారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్‌లో మూడు దీపావళి వేడుకలు నిర్వహిస్తామని అమిత్ షా రెండు రోజుల క్రితం చెప్పారు. మొదటిది సంప్రదాయ దీపావళి. రెండోది ఎన్నికల ఫలితాలు వెలువడే డిసెంబర్ 3న, మూడోది జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినప్పుడని షా చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా రామమందిర నిర్మాణం పేరు చెప్పి ఓట్లు అడిగారు.

సజన్ ఎవ్జిన్

> **ఎప్పటిలాగే, ప్రజా సమస్యలపై ఇప్పటికే ఉన్న అసంతృప్తిని అధిగమించడానికి బిజెపి హిందూత్వ ప్రచారంపై ఆధారపడుతున్నది. రామ మందిర నిర్మాణాన్ని, ముస్లిం వ్యతిరేక వైఖరులను విజయాలుగా చూపేందుకు వెనుకాడదు. మధ్యప్రదేశ్‌లో మరోసారి బిజెపి గెలిస్తే అయోధ్య లోని రామమందిరానికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని హోంమంత్రి అమిత్ షా ఇటీవల జరిగిన ప్రచార సభలో ప్రకటించారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్‌లో మూడు దీపావళి వేడుకలు నిర్వహిస్తామని అమిత్ షా రెండు రోజుల క్రితం చెప్పారు. మొదటిది సంప్రదాయ దీపావళి. రెండోది ఎన్నికల ఫలితాలు వెలువడే డిసెంబర్ 3న, మూడోది జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినప్పుడని షా చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా రామమందిర నిర్మాణం పేరు చెప్పి ఓట్లు అడిగారు.**

ఎన్నికల ప్రచార బృందంలో బిజెపి జాతీయ నాయకత్వంలోని సాధారణ ఆఫీస్ బేరర్లతోపాటు కేంద్ర మంత్రులను ప్రత్యేకంగా నియమించినట్లు ప్రచారం జరుగుతోంది. కార్మిక శాఖ మంత్రి భూపేంద్ర సింగ్ యాదవ్ మధ్యప్రదేశ్‌లో మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, ఫగ్గన్ సింగ్ కులస్తే, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ వర్గీయ, లోక్‌సభ సభ్యులు రాకేష్ సింగ్, గణేష్ సింగ్, రితీ పాఠక్, ఉదయ్ ప్రతాప్ సింగ్ బిజెపి అభ్యర్థులుగా ఉన్నారు. సుదీర్ఘ అనిశ్చితి తర్వాత శివరాజ్ సింగ్ చౌహాన్ తన నియోజకవర్గమైన బుధ్ని నుండి పోటీ చేస్తున్నట్టు వెల్లడైంది.

బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా సెంటిమెంట్ బలంతో 2018 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 2020 మార్చి లోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న కమల్‌నాథ్‌పై కాంగ్రెస్ హైకమాండ్ అధిక వాత్సల్యం చూపిస్తోందంటూ జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆయనతోపాటు ఇరవై మందికి పైగా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. సింధియాకు ఇప్పుడు కేంద్ర మంత్రి పదవి లభించినప్పటికీ మధ్యప్రదేశ్‌లో చెప్పుకోదగ్గ పాత్ర లేదు. సింధియాతో కలిసి బిజెపిలో చేరిన వారిలో చాలా మంది తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కమల్‌నాథ్, మరో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్‌ల మధ్య పోరు ప్రస్తుతం కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది. వీరిద్దరి మధ్య వైరం ఎంత లోతుగా ఉందో తెలియజేసే వీడియోను బిజెపి వాడుకుంది. బిజెపి ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లు ఏకతా సందేశం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

బిజెపి హిందుత్వ ఎజెండాను ఎదుర్కోవడానికి కమలనాథ్ కూడా అదే అస్త్రాన్ని ఉపయోగిస్తున్నారు. రామ విగ్రహారాధన కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వం బాబ్రీ మసీదు గేట్లను తెరిచినందుకు ఓట్లు అడగాలని కమల్‌నాథ్ నిర్ణయించారు. తాను కూడా హనుమంతుడి భక్తుడినేనని ఆయన ప్రచారం చేసుకుంటున్నారు. భోపాల్‌లోని హుసూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు కమల్‌నాథ్ నివాసం ముందు హనుమాన్ పూజ కూడా చేశారు.

మహిళలకు ప్రతి నెలా బ్యాంకు ఖాతాల్లో రూ.1500 వేస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని, 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని...కాంగ్రెస్ పలు వాగ్దానాలు చేస్తున్నది. జాతీయ స్థాయిలో కుల గణనను డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ మధ్యప్రదేశ్ విషయంలో మాత్రం మౌనంగా ఉంది. రాష్ట్రంలో ఓబీసీ సమస్యను చేపట్టడం వల్ల కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూరదని నేతలు భావిస్తున్నారు. 'ఇండియా' వేదిక లోని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా లేదు. 2018లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకున్నప్పటికీ 40.89 శాతం ఓట్లు మాత్రమే పొందింది. బిజెపి 109 స్థానాల్లో గెలిచి 41.02 శాతం ఓట్లు సాధించింది. అప్పట్లో ఎస్‌పి, బిఎస్‌పి ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది.

కమల్‌నాథ్ 'చింద్వారా' సిట్టింగ్ స్థానానికి తిరిగి ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. దిగ్విజయ్ సింగ్ కుమారుడు జైవర్ధన్ సింగ్ 'రఘోగఢ్'లో అభ్యర్థిగా వున్నారు. ఆయన సోదరుడు లక్ష్మణ్ సింగ్ 'చచౌరా' స్థానంలో పోటీకి నిలిచారు. ఇండోర్-వన్ నియోజకవర్గంలో కైలాష్ విజయ వర్గియాపై కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ శుక్లా బరిలోకి దిగారు. సిపిఎం నాలుగు స్థానాల్లో పోటీ చేస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 230 నియోజకవర్గాల్లోను ఈ నెల 17వ తేదీన ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి కి కాస్త ఎదురుదెబ్బ తగులుతుందని ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.

('దేశాభిమాని' సౌజన్యంతో)

సందర్భం

సహనం శాంతి ప్రదాయిని!

నేడు 'అంతర్జాతీయ సహన దినోత్సవం'

అసహనం అనర్థదాయకం. అసహనం ప్రమాద కారణం. అసహనం నష్టదాయకం. అసహనం అపఖ్యాతి కారణం. అసహనం ఓ భావోద్వేగ ప్రతికూల ప్రవర్తన. సహనం శాంతిని ప్రసాదిస్తుంది. సహనం సంస్కారాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. సహనం సాఫల్య దరికి చేర్చుతుంది. సహనం సకల సుఖదాయకమే కాదు సుస్థిరాభివృద్ధికి ఊతం కూడా అవుతుంది. సహనం మనశ్శాంతికి సోపానం. ఓర్పు, సహనాలు శాంతి కపోతాల స్వేచ్ఛకు రెండు రెక్కలు. అసహన గుణం వల్ల కలిగే అనర్థాలపై విశ్వ మానవాళికి అవగాహన కల్పించాలని 1995లో నిర్ణయించుకున్నారు. దీని ప్రకారం 1996 నుంచి ప్రతి ఏటా యునెస్కో సారథ్యంలో నవంబర్ 16న ఐరాస సభ్య దేశాలు 'అంతర్జాతీయ సహన దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ టాలరెన్స్)' పాటించటం ఆనవాయితీగా మారింది. విశ్వవ్యాప్తంగా మానవాళికి సహనగుణ ప్రాధాన్యాన్ని వివరించడానికి మహాత్మా గాంధీ 125వ జన్మదినం సందర్భంగా 1995 ఏడాదిని 'సహన సంవత్సరం (ఇయర్ ఆఫ్ టాలరెన్స్)'గా కూడా పాటించడం మనకు తెలుసు.

శాంతి, సహనాలు తోబుట్టువులు

అనునిత్యం ప్రతి వ్యక్తికీ సహనం ఓ శాశ్వత గుణ ఆభరణం అవుతున్నది. సహనం, అహింసలే ప్రపంచ శాంతికి పునాదులని తెలుసుకోవాలి. వైజ్ఞానికశాస్త్రం, సాంస్కృతిక వారసత్వం, సకల కళలు, విద్యా బోధనలు, విజ్ఞుల ప్రవచనాలు లాంటివి సహనగుణ సంపద ప్రాధాన్యాన్ని వివరిస్తున్నాయి. సహనం మనకు ఓ మానవ హక్కుగా మారాలి. విద్యాలయాల్లో చిరుప్రాయం నుంచే సహనగుణం గూర్చి పాఠాలు నేర్పాలి. అసహన జ్వాలలు రేగితే శాంతి మటుమాయం అవుతుందని వివరించాలి. అసహనమే రక్తపాతాలకు కారణం అవుతుంది. అసహనంతో హింస జ్వాలలు ఎగిసి పడతాయి. సహనానికి తోబుట్టువు శాంతి అని తెలుసుకోవాలి. అసహనం విభేదాలకు ఆజ్యం పోసి, మానసిక శారీరక దూరాలను పెంచుతుంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్న భారతదేశంలో సహనానికి పెద్ద పీట వేయాలి.

సహనశీలతే సద్గుణ సంపద

నేడు ప్రపంచ దేశాల మధ్య విభేదాలు భీకర అనర్థాలకు, యుద్ధాలకు దారితీయడం చూస్తున్నాం. మతం పూత పూసుకుంటూ, మత బోధనలను సంకుచిత ఆలోచనలతో వక్రీకరిస్తూ గొడవలకు దిగడం చూస్తున్నాం. మానవాళి శ్రేయస్సు, స్వేచ్ఛ, అభివృద్ధి, పరస్పర గౌరవం, శాంతియుత చర్చలు, సమన్వయ సహకార ధోరణి, అర్థవంతమైన అంగీకార గుణం, ఇతరులను ప్రశంసించడం, ఇరుగు పొరుగు ఆచార వ్యవహారాలను గౌరవించడం, మాట్లాడే స్వేచ్ఛనివ్వడం లాంటివని సహనశీలత వల్ల ఒనగూడుతాయి. సహనం మన జీవన విధానంలో ఓ భాగం కావాలి. ఇతరులను సముచితంగా గౌరవించడం...వారి అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, మానవ హక్కులను కాపాడడం లాంటివి సహనం ప్రసాదించిన సద్గుణాలని తెలుసుకోవాలి. సహనానికి విజ్ఞతతో హద్దులను ఏర్పరచుకోవాలి. అసహనం సదాలోచనలను మింగేస్తుంది.

ఈ సందర్భంగా...

"యునెస్కో-మదన్‌జిత్ సింగ్ పురస్కారాన్ని" సహనశీల వ్యక్తులు/సంస్థలకు రెండేళ్లకు ఒకసారి ఇవ్వడం పరిపాటి. అంతర్జాతీయ సహన దిన వేదికగా విద్యార్థులకు పలు పోటీల నిర్వహణ, సహనశీలత పట్ల ఉపన్యాసాలు, సహనగుణాన్ని పెంపొందించే కవితలు/నృత్య పోటీలు లాంటివి నిర్వహించవచ్చు. అణచివేత, అన్యాయాలను వ్యతిరేకించడం, సామాజిక మాధ్యమాల్లో సహనగుణ ప్రచారం, సమాజంలో స్నేహశీలతను ప్రోత్సహించడం, క్షమాగుణాన్ని పెంపొందించుకోవడం, విజయ శిఖరాలను చేరడానికి సహనం సోపానంగా పని చేస్తుంది.

నాగరిక సమాజపు అసలైన లక్షణం సహనమని, తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఉత్తమ మార్గం అని తెలుసుకోవాలి. సకల జనుల సంతోష సౌభాగ్యాలు సహనశీల సజ్జనుల ప్రవర్తనల నుంచి వర్షిస్తాయి. సహనం నేర్చుకోవడానికి ఓ అద్భుత అవకాశం అని కుటుంబ పెద్దలు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు సహన గుణాన్ని పిల్లలకు నేర్పడం మరువరాదు. సమసమాజం సహనశీల నీడలో సుఖశాంతులతో వెలసిల్లాలని కోరుకుందాం.

- మధుపాళీ
సెల్ : 9949700037

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

కరణ్‌పూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మృతి

- ఎన్నిక వాయిదా



జైపూర్ : రాజస్థాన్‌లోని కరణ్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గుర్మీత్ సింగ్ కూనెర్ బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన వయసు 75 ఏళ్లు. అనారోగ్యంతో బాధపడుతున్న గుర్మీత్ సింగ్‌ను ఈ నెల 12 నుంచి న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గుర్మీత్ సింగ్ మృతితో ఈ నియోజవర్గంలో పోలింగ్ వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి ఒకరు తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 52 ప్రకారం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీ అభ్యర్థి పోలింగ్‌కు ముందు మరణిస్తే ఎన్నికను వాయిదా వేస్తారు. ఏడు రోజుల్లోగా మరొక అభ్యర్థిని నామినేట్ చేయాలని సదరు పార్టీని ఇసి కోరుతుంది. గుర్మీత్ సింగ్ ఈ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1998, 2018లో కాంగ్రెస్ తరపున, 2008లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు.

రూ.24 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన మోడీ

రాంచీ : గిరిజనుల నాయకులు బిర్సా ముండా జయంతి సందర్భంగా జార్ఖండ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటించారు. ప్రధానమంత్రి ప్రత్యేక బలహీన గిరిజన సమూహాలు (పిఎం పివిటిజి) మిషన్ కింద సుమారు రూ.24 వేల కోట్ల ప్రాజెక్టులను మోడీ బుధవారం ప్రారంభించారు. ఖుంటి జిల్లాలోని బిర్సా కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు ఎనిమిది కోట్ల మంది లబ్ధిదారులకు పిఎం కిసాన్ పథకం కింద 15వ విడతగా రూ.18 వేల కోట్లను ప్రధాని విడుదల చేశారు. అంతకుముందు రాంచీలోని బిర్సా ముండా మ్యూజియాన్ని మోడీ సందర్శించారు. బిర్సా ముండా జన్మస్థలం ఉలిహతుకు వెళ్లి, ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, గవర్నర్ సిపి రాధాకృష్ణన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ ముండా తదితరులు ఉన్నారు.

చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో ముగిసిన ప్రచారం

రేపే పోలింగ్

భోపాల్, రాయ్‌పూర్ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోరు రెండో దశకు చేరుకుంది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో శుక్రవారం పోలింగ్ జరగనుంది. ఈ రెండో రాష్ట్రాల్లో బుధవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది. చివరి రోజున అన్ని పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేశాయి. 230 అసెంబ్లీ స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న ఒకేరోజులో పోలింగ్ జరగనుంది. శుక్రవారం పోలింగ్ జరిగే రెండు రాష్ట్రాల్లోనూ బిజెపి, కాంగ్రెస్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది.మధ్యప్రదేశ్‌లో శుక్రవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 230 అసెంబ్లీ స్థానాల్లో 5.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారు. 2.88 కోట్ల మంది పురుషులు కాగా, 2.72 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరిలో 22.36 లక్షల మంది తొలిసారిగా తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో 70 స్థానాలకు..

ఛత్తీస్‌గఢ్‌లో 70 అసెంబ్లీ స్థానాల్లో శుక్రవారం ఓటింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్‌లో తొలి దశలో 20 స్థానాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ రెండో దశలో మొత్తంగా 958 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రెండో దశలో మొత్తం 1.63కోట్ల మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొననున్నారు. ఇందుకోసం 18,883 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 స్థానాలున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. 68 స్థానాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2018 ఎన్నికల్లో పదిహేనేళ్ల అధికారంలో ఉన్న బిజెపి 15 స్థానాలకే పరిమితమైంది.

కాంగ్రెస్‌పై ప్రజల ఆగ్రహం : మోడీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ వంశపారంపర్య, ప్రతికూల రాజకీయాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అభివృద్ధి కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చత్తీస్‌గఢ్‌లో చివరి దశ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి బుధవారం చివరి రోజు నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ విజ్ఞప్తులు చేశారు. 'ప్రజలు నమ్ముతున్నది బిజెపి సుపరిపాలననే తప్ప కాంగ్రెస్ బూటకపు వాగ్దానాలను కాదు' అని అన్నారు. 'ఛత్తీస్‌గఢ్‌లో త్వరలో ఏర్పాటయ్యే బిజెపి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, రాష్ట్ర శ్రేయస్సును నెరవేరుస్తుందని నేను హామీ ఇస్తున్నాను' అని మోడీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలను చూశారని, దాని అవసరాన్ని తెలుసుకున్నారని మోడీ చెప్పారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్‌కు విజన్, రోడ్‌మ్యాప్ లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి.

ఎన్నికల ముందు పిఎం కిసాన్ నిధుల విడుదలా?

- మోడీ తీరుపై కాంగ్రెస్ అభ్యంతరం

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు రోజుల ముందు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఉద్దేశపూర్వంగా జరుగుతుందా.. అని ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యర్శి జైరాం రమేష్ ట్వీట్ చేశారు. 'పిఎం-కిసాన్ కింద 15వ విడత నిధులు బుధవారం విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో రెండు రోజుల్లో, రాజస్థాన్‌లో 10 రోజుల్లో, తెలంగాణలో 15 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 15వ విడత నిధులు ఈరోజు విడుదలవుతున్నాయి' అని జైరాం రమేష్ తన పోస్ట్‌లో తెలిపారు. పిఎం కిసాన్ సమ్మాన్ ఆరవ విడత నిధులను ఆగష్టు 1, 2020న, తొమ్మిదో విడత నిధులు ఆగష్టు 9, 2021న, 12వ విడత నిధులు గత సంవత్సరం అక్టోబర్ 17 న విడుదల చేశారని జైరాం రమేష్ గుర్తు చేశారు. 'ఈ ఆలస్యం ఉద్దేశపూర్వకంగా కాదా?' అని జైరాం రమేష్ ప్రశ్నించారు.బుధవారం జార్ఖండ్‌లో జరిగిన కార్యక్రమంలో పిఎం కిసాన్ పథకం కింద 15వ విడతగా రూ. 18 వేల కోట్లను ప్రధాని మోడీ విడుదల చేశారు.

సికార్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బృందాకరత్

రాజస్థాన్‌లో సిపిఎం విస్తృత ప్రచారం

జైపూర్ : రాజస్థాన్‌లో సిపిఎం విస్తృత ప్రచారం నిర్వహించింది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ సికార్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. ప్రజల వాణిని అసెంబ్లీలో బలంగా వినిపించి, వాటిని పరిష్కరించే వరకూ పోరాడేది సిపిఎం ఎమ్మెల్యేలేనని అన్నారు. సిపిఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

దంతారాంగఢ్ అసెంబ్లీ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి అమరారామ్‌కు మద్దతుగా ఐద్వా నాయకులు ఆశాశర్మ విస్తృత ప్రచారం చేశారు. ఉపాధి హామీ కార్మికులను కలిసి అమరారామ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, ప్రజల నుంచి, ఉపాధి హామీ కార్మికుల నుంచి మంచి స్పందన లభించిందని ఆశాశర్మ తెలిపారు.

తెలంగాణ ఎన్నికల ప్రచారానికి

సిపిఎం అగ్రనాయకులు

- 25 నుంచి 27 వరకు ఏచూరి, 24 నుంచి 26 వరకు మాణిక్ సర్కార్
- 25 నుంచి 28 వరకు బృందాకరత్ ప్రచారం
- 24న సుభాషిణీ అలీ, 20న విజయరాఘవన్, 19న రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం అభ్యర్థుల గెలుపుకోసం ఆ పార్టీ జాతీయ నాయకులు రానున్నారు. వారి పర్యటనలు ఖరారయ్యాయి. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, సుభాషిణీ అలీ, ఎ.విజయరాఘవన్, బివి రాఘవులు రాష్ట్రంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఈనెల 25న పాలేరు, 26న మిర్యాలగూడ, 27న భువనగిరి నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం సీతారాం ఏచూరి వివిధ బహిరంగసభలు, రోడ్‌షోలను నిర్వహిస్తారు. ఈ నెల 24న ఖమ్మం, 25న ముదిగొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాజేడు, 26న భద్రాచలం, పాలేరు నియోజకవర్గం కూసుమంచి సభలు, రోడ్‌షోల్లో మాణిక్ సర్కార్ పాల్గొంటారు. ఈ నెల 25న వైరా నియోజకవర్గంలో రోడ్‌షో, మధిర నియోజకవర్గం బోనకల్‌లో సభ, 26న ఇబ్రహీంపట్నం సభలో, 27న భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల, 28న కోదాడ, హుజూర్‌నగర్‌లలో బృందాకరత్ రోడ్‌షోలకు హాజరవుతారు. ఈ నెల 24న జనగాం, హైదరాబాద్‌లోని ముషీరాబాద్ సభల్లో సుభాషిణీ అలీ పాల్గొంటారు. ఈ నెల 20న భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం సభకు ఎ.విజయరాఘవన్ హాజరవుతారు. ఈ నెల 19న పటాన్‌చెరు నియోజకవర్గం సభలో బివి రాఘవులు పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ఓటర్లకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు : బివి రాఘవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలో బిజెపికి వ్యతిరేకంగా పోరాడే వారితో కలిసి పనిచేయడానికి ఎటువంటి అభ్యంతరమూ లేదని, అదే సమయంలో ఎటువంటి రాజకీయ కూటములూ ఉండబోవని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ప్రజారక్షణ భేరిలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన బుధవారం విజయవాడలో తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో రాజకీయ కూటమి ఉంటుందా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ప్రస్తుతం కేంద్రంలో బిజెపిని ఓడించడం తమ ప్రధాన కర్తవ్యమని, దానికి అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. అయితే ఇప్పటి వరకూ రాజకీయ కూటములు ఏమీ లేవని, పరస్పర అవగాహన కోసం వేదిక ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం సిపిఎం ప్రత్యామ్నాయ రాజకీయంతో ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో సిపిఐ, సిపిఎం వేర్వేరుగా పోటీచేస్తున్నాయి కదా అన్న ప్రశ్నకు స్పందిస్తూ తెలంగాణలో సిపిఐ పోటీ చేస్తున్న స్థానంలో తాము వారికి మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎపిలో తెలుగుదేశం పార్టీపై సిపిఐ కొంత ఆశతో ఉందని తెలిపారు. ఒకవైపు బిజెపితో పొత్తుపెట్టుకున్న జనసేనతో ఉమ్మడి మేనిఫెస్టో తయారు చేస్తున్న టిడిపిపై సిపిఐ వైఖరి ఎలా ఉంటుందో చూడాలని అన్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీతో రాజకీయ సంఘటన ఏర్పాటు చేసే ఆలోచన తమకు లేదని తెలిపారు.

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
भारत सरकार का उद्यम
एक परिवार एक बैंक

జోనల్ ఆఫీసు: ఇ.నం.4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్ మజేస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

సవరణ

రుణగ్రహీత **మెసర్స్ శారద డిలింట్ సీడ్ మిల్స్** కు చెందిన 08.11.2023న ఈ దినపత్రిక, విజయవాడ ఎడిషన్‌లో ప్రచురించబడిన తేది: 06.11.2023 నాటి "స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన"ను పరిశీలింపుతో, ఈ నోటీసులో "బకాయి మొత్తాలు"ను లెక్కించని వడ్డీ& తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు– రూ. 1,04,99,898/- (రూపాయలు ఒక కోటి నాలుగు లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంబై ఎనిమిది మాత్రమే")కు బదులుగా **రూ. 7,42,99,515/- (రూపాయలు ఏడు కోట్ల నలభై రెండు లక్షల తొంబై తొమ్మిది వేల ఐదు వందల పదిహేను మాత్రమే")**లెక్కించని వడ్డీ& తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలుతోసహా గా దయచేసి చదువుకోగలరు. అమ్మకం యొక్క అన్ని ఇతర వివరాలలో మార్పులేదు.

తేది: 15.11.2023,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి& చీఫ్ మేనేజర్,
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME దొండపర్తి బ్రాంచ్, 43-9-193, మణి రెసిడెన్సీ,
2వ అంతస్తు, శ్రీకన్య థియేటర్ ఎదురుగా, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం-530016.

ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు, డి.నెం.7(బి), బి-బ్లాక్, APIE, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం-530012.
2) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
3) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
4) శ్రీ ముక్కామల శ్రీహరి రావు పార్ట్‌నర్, ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
5) శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
హామీదారులు : 1) శ్రీ ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
2) శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
3) డా॥ మండవ రాజాశ్రీ రావు అలియాస్ రాజాశ్రీ, భర్త. శ్రీ కృష్ణ, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ వెనుక, గొల్లపూడి వారి వీధి, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా.
2) లోన్ పేరు మరియు అకౌంట్ నెంలు. : ABL - CC A/c No.38474725087, GECL1.0 A/c No.39398303060, GECL .Extn. A/c No.40951256907
3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.19.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) మరియు తేది.20.10.2023 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.
4) డిమాండు నోటీసు తేది : 31.10.2023 ఎన్‌పిఏ తేది : 19.10.2023
5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు :
షెడ్యూల్-సి భాగం-1 : నిల్వలు మరియు స్వీకరించదడినవి యొక్క హైపోథికేషన్
భాగం-2 : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి టౌన్ మున్సిపల్ పరిధిలోని, ప్లాట్ నెం.9, డి.నెం.2-1-44 దగ్గర, 2వ వార్డు, డి.నెం.218/బి2, సత్తెనపల్లి వద్ద గల ఎకరా 3.06 విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఖాళీ స్థలం డా॥ మండవ రాజాశ్రీ, భర్త. శ్రీకృష్ణ గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2391/2001 తేది.16.07.2001 ప్రకారం హద్దులు : తూర్పు : పరిటాల లక్ష్మయ్య ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, దక్షిణం : మున్సిపల్ బజార్ - 49.6 అ॥లు, పడమర : తుమ్మల గురునాథం ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, ఉత్తరం : రైల్వే రోడ్డు లంక - 49.6 అ॥లు.
ఐటమ్ నెం.2 : సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI, పాత డి.నెం.160, కొత్త డి.నెం.8-7-71, 72, 1వ వార్డు, అసెస్‌మెంట్ నెం.1027000407 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥లు విస్తీర్ణంతో గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు శ్రీ మండవ వెంకటేశ్వర్లు గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం ఆస్తి హోల్డర్ యొక్క వాటా ప్రకారం డా॥ మండవ రాజాశ్రీ గారి పేరున ఉన్న Bk-III/140 యొక్క రిజిష్టర్డ్ తేది.18.06.2014 సత్తెనపల్లి యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం హద్దులు : తూర్పు : ఈ ఐటమ్ వైపు గుండ కృష్ణ మూర్తి ఇతరులు యొక్క స్వంత గోడ - 48.6 అ॥లు, దక్షిణం : మండవ రమాదేవి గారి స్వంత గోడ - 42 అ॥లు, పడమర : సొంటినేని వెంకట శివశంకర కుమార్ ఇతరులు యొక్క స్థలం - 48.6 అ॥లు, ఉత్తరం : మున్సిపల్ బజార్ - 42 అ॥లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్ (63648), విశాఖపట్నం వారి నుండి ఋణ సౌకర్యములు పొంది ఉన్నారు. సదరు ఋణ సౌకర్యములు పైన పేర్కొన్న ఆస్తిని డా॥ మండవ రాజాశ్రీ గారు హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 15.11.2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్

నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్

న్యూఢిల్లీ : కమ్యూనిస్టు యోధుడు , పాత తరం కమ్యూనిస్టు నేతల్లో ఒకరైన కామ్రేడ్ ఎన్.శంకరయ్య (102) మృతి పట్ల పార్టీ పొలిట్‌బ్యూరో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేసింది. పార్టీ పొలిట్‌బ్యూరో బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. మదురైలోని అమెరికన్ కాలేజీ విద్యార్థిగా ఉండగానే శంకరయ్య స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. అయితే పరీక్షల ముందు ఆయన అరెస్టు కావడంతో డిగ్రీ పొందలేకపోయారు. 1940లో ఆయన కమ్యూనిస్టు పార్టీఓ చేరి, తమిళనాడు ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించారని పొలిట్‌బ్యూరో కొనియాడింది. స్వాతంత్ర్యం వచ్చేవరకు ఆయన మొత్తంగా 8ఏళ్ళు జైలు శిక్ష అనుభవించారని పొలిట్‌బ్యూరో పేర్కొంది. పార్టీ జాతీయ కౌన్సిల్ నుండి బయటకు వచ్చేసి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)ను ఏర్పాటు చేసిన 32మంది సభ్యుల్లో శంకరయ్య ఒకరు. తమిళనాడులో ఐక్య పార్టీ ముఖ్య నిర్వాహకుల్లో ఆయన ఒకరుగా వున్నారు. తమిళనాడులో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించేందుకు ఆయన విశేషంగా కృషి చేశారు. 1995 నుండి 2002 వరకు రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా వున్నారు. 1967, 77, 1980ల్లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1977, 1980ల్లో అసెంబ్లీలో సిపిఎం గ్రూపు నేతగా వున్నారు. రైతు ఉద్యమాన్ని అభివృద్ధిపరిచేందుకు కూడా ఆయన కృషి చేశారు. అనంతర కాలంలో అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడుగా పనిచేశారు.కమ్యూనిస్టు రాజకీయాలను, విధానాలను ప్రజలకు సమర్ధవంతంగా వివరించే మంచి వాగ్దాటి గల మంచి వక్త అంతకుమించి అంకిత భావం, నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్ అని పొలిట్‌బ్యూరో తన సంతాప సందేశంలో పేర్కొంది. పార్టీకి పూర్తిగా అంకితమైన ఆయన ప్రజా జీవితంలో సమగ్రత, నిరాడంబరత వంటి ఉన్నత ప్రమాణాలను నెలకొల్పారని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఎఐకెఎస్ సంతాపం

ప్రముఖ రైతు, కార్మిక కోద్యమ నేత శంకరయ్య మృతికి సంతాపసూచకంగా ఎఐకెకెస్ తన పతాకాన్ని అవనతం చేసింది. 1993లో మొదటి ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాన్ని ఎఐకెఎస్ రూపొందించడంతో శంకరయ్య కీలక పాత్ర పోషించారని, కార్మిక, కర్షక ఐక్యత మరింత బలపడాలని ఆయన నిత్యం అభిలషించేవారనిని, ఎఐకెెస్ నేతలు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం సంతాపం

శంకరయ్య మృతికి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర వర్కింగ్ కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన పలు పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని పేర్కొంది. అన్ని రూపాల్లోని ఆర్థిక దోపిడీలకు, సామాజిక అణచివేతలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన ధన్యజీవి శంకరయ్య అని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయరాఘవన్, వెంకట్ పేర్కొన్నారు.

సిఐటియు సంతాపం

ప్రముఖ కమ్యూనిస్టు నేత శంకరయ్య మృతికి సిఐటియు తీవ్ర సంతాపాన్ని తెలియచేసింది. ఆయన మృతికి సంతాపసూచకంగా అరుణ పతాకాన్ని అవనతం చేసింది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేసింది. ఆయన మృతితో భారత కార్మికోద్యమం త్యాగం, అంకితభావాలను వారసత్వంగా కలిగిన గొప్ప నేతను కోల్పోయిందని పేర్కొంది.

శంకరయ్య మృతికి పొలిట్‌బ్యూరో సంతాపం

శంకరయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్ తదితరులు

ఎస్ఎఫ్ఐ సంతాపం

విద్యార్థి ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఎన్ శంకరయ్య మృతి పట్ల ఎస్ఎఫ్ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సామ్రాజ్యవాదం, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేందుకు విద్యార్థులకు, యువతకు ఆయన సదా స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు: ఎంకె స్టాలిన్

"కామ్రేడ్ శంకరయ్య చాలా చిన్న వయస్సులో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి 102 సంవత్సరాల వయసు వరకు దేశం కోసం, కార్మిక వర్గం, తమిళనాడు కోసం విశేష కృషి చేశారని ఆయన త్యాగం తమిళనాడు చరిత్రలో నిలిచిపోతుంది" అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. "తన జీవితాన్ని ప్రజా సేవకు గడిపారు. మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన, స్వాతంత్ర్య సమరయోధుడు. శంకరయ్యకు నివాళి. తమిళనాడుకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా అధికారిక లాంఛనాలతో ఆయనకు వీడ్కోలు పలుకుతాం" అని ఎంకె స్టాలిన్ తెలిపారు.

కార్మిక-కర్షక ఉద్యమానికి తీరని లోటు: పినరయి

"ఎన్. శంకరయ్య మరణం దేశంలోని కార్మిక-కర్షక ఉద్యమానికి తీరని లోటు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సిపిఎం వ్యవస్థాపక నాయకులలో ఒకరిగా, రైతాంగ ఉద్యమ నాయకుడిగా ఆయన వారసత్వం మనందరికీ సోషలిస్టు సమాజాన్ని సాకారం చేసేందుకు పోరాటాల నిర్మాణంలో దృఢంగా నిలబడేలా స్ఫూర్తినిస్తుంది. వీడ్కోల్ లాల్ సలామ్, కామ్రేడ్" అని పినరయి విజయన్ తెలిపారు.

ఆయన జీవితం సోషలిజం కోసం అంకితం: ఏచూరి

"ఎన్ శంకరయ్యకు లాల్ సలాం. ఎన్ శంకరయ్య, భారత కమ్యూనిస్టు ఉద్యమ స్థాపకుల్లో ఒకరు. అంకితమైన మార్క్సిస్ట్-లెనినిస్ట్‌గా, ఆయన తన జీవితాన్ని దేశ సోషలిస్ట్ పరివర్తనకు అంకితం చేశాడు. ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతి" అని సీతారాం ఏచూరి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమం మార్గదర్శిని కోల్పోయింది: డి.రాజా

"ఎన్ శంకరయ్య మరణంతో కమ్యూనిస్టు ఉద్యమం సమర్థుడైన మార్గదర్శిని కోల్పోయింది" అని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు.

ఎన్‌రామ్‌తో సహా పలువురు ప్రముఖుల నివాళి

బుధవారం కన్నుమూసిన సీనియర్ సిపిఎం నేత, కమ్యూనిస్టు యోధుడు శంకరయ్యకు ప్రముఖ పాత్రికేయులు, ది హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్ రామ్‌తో సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్, సీనియర్ నాయకుడు టికె రంగరాజన్, కేంద్ర కమిటీ సభ్యులు ఎ.కె.పద్మనాభన్, పి.షణ్ముఖం, యు.వాసుకి తదితరులు ప్రియతమ నేతకు నివాళులర్పించారు. తమిళనాడు మంత్రులు దురై మురుగన్, కె పొన్ముడి, ఉదయనిధి స్టాలిన్, డిఎంకె ఎంపిలు టిఆర్ బాలు, ఎ.రాజా, సిపిఐ సీనియర్ నాయకుడు ఆర్ నల్లకణ్ణ, ఎండిఎంకె నేత వైగో, విసికె ఎంపి తిరుమవలవలన్, సీనియర్ వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు శంకరయ్యకు నివాళులర్పించారు.

గౌరవ డాక్టరేట్ ప్రతిపాదన

చెన్నై: 2021లో ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభుత్వం స్థాపించిన తగైసల్ తమిజార్ (ప్రముఖ తమిళం) అవార్డును శంకరయ్య తొలిసారిగా స్వీకరించారు. డిఎంకె ప్రభుత్వం కూడా శంకరయ్యను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించేందుకు మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం చేసిన ప్రతిపాదనకు మద్దతు ఇచ్చింది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపలేదు. నవంబర్ 2న యూనివర్శిటీ స్నాతకోత్సవం సందర్భంగా ఫైల్‌పై సంతకం చేయకూడదని గవర్నర్ ఆర్ఎన్ రవి తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఉన్నత విద్యాశాఖ మంత్రి కె పొన్ముడి రెండు వర్శిటీ స్నాతకోత్సవాలను బహిష్కరించారు. బుధవారం సిఎం స్టాలిన్ గవర్నర్ రవి పేరు చెప్పకుండానే శంకరయ్యకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడంలో జాప్యంపై విరుచుకుపడ్డారు. ఈ సమయంలో "తమిళనాడుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర తెలియని చిన్న మనసున్న వ్యక్తుల పట్ల నేను చింతిస్తున్నాను. వారి ద్రోహానికి నేను చింతిస్తున్నాను" అని స్టాలిన్ అన్నారు.



జీవితమంతా ప్రజల కోసమే..

శంకరయ్య 1922లో జులై 15న ట్యూటికోరిన్‌లోని కోవిల్‌పట్టిలో జన్మించారు. ఆయన భార్య నవమణి. శంకరయ్యకు ఇద్దరు కుమారులు చంద్రశేఖర్, నరసింహన్ (సిపిఎం దక్షిణ చెన్నై జిల్లా కమిటీ సభ్యుడు), కుమార్తె చిత్ర ఉన్నారు. శంకరయ్య జులై 2021లో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. మెట్రిక్యులేషన్ తరువాత శంకరయ్య 1937లో మదురైలోని అమెరికన్ కాలేజీలో చరిత్రను అభ్యసించారు. మద్రాసు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులలో ఒకరు. మదురై స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలో ఆయన దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ప్రారంభించారు. మదురైలోని అమెరికన్ కాలేజీలో హిస్టరీ స్టూడెంట్‌గా ఉన్న శంకరయ్య తన చివరి పరీక్షలకు ముందు 1941లో మొదటిసారి అరెస్టయ్యారు. దీంతో ఆయన డిగ్రీ పొందలేకపోయారు. 1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం లభించే ముందు రోజు విడుదలైన అనేక మంది కమ్యూనిస్టులలో శంకరయ్య ఒకరు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్ట్ అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు. శంకరయ్య రాజకీయ జీవితం ఏడు దశాబ్దాల పాటు కొనసాగింది. బ్రిటిష్ పాలనలో ఎకె గోపాలన్, కామరాజ్ వంటి సీనియర్ నాయకులతో పాటు అనేక సార్లు ఆయన జైలు కెళ్లారు.. కయ్యూరు సహచరులను ఉరితీసే సమయంలో శంకరయ్య కూడా కన్నూరు జైలులో ఖైదీగా ఉన్నారు. 2018 ఏప్రిల్‌లో సిపిఎం హైదరాబాద్ పార్టీ అఖిల భారత మహాసభ ఎర్ర జెండాను పట్టుకుని పోరాట, రాజకీయ జీవితాన్ని నడిపించిన విఎస్ అచ్యుతానంద్, శంకరయ్యలను ఘనంగా సన్మానించింది.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడుగా, ఎఐకెఎస్ నాయకునిగా పలు బాధ్యతలు నిర్వహించారు. 1995 నుంచి 2002 వరకు సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. శంకరయ్య 1967లో మదురై పశ్చిమ నియోజకవర్గం నుండి, 1977, 1980ల్లో మధురై తూర్పు నియోజకవర్గం నుండి తమిళనాడు శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన 1977, 1980లో అసెంబ్లీలో సిపిఎం పక్ష నాయకుడిగా ఉన్నారు.

రేపు నూజివీడులో సిఎం జగన్ పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా నూజివీడులో ఈ నెల 17న పర్యటించనున్నారు. ఉదయం 9:45 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి బయలుదేరి నూజివీడు చేరుకుంటారు. 2003కు ముందున్న అసైన్‌మెంట్ భూములకు హక్కు కల్పించడం, కొత్త అసైన్‌మెంట్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి సిఎం చేరుకుంటారని బుధవారం సిఎంఒ కార్యాలయం పేర్కొంది.

ప్రభుత్వ హామీలపై సమీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ హామీల అమలుపై శాసనసభ ప్రాంగణంలోని కమిటీ హాలు-1లో ఎపి శాసన పరిషత్తు ప్రభుత్వ హామీల సమితి ఛైర్మన్ మహ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన సభ్యులు వంకా రవీంద్రనాథ్‌తో కలిసి సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. పౌర సరఫరాలశాఖ, వ్యవసాయశాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ హామీల అమలుపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ, పౌర సరఫరాలశాఖ కమిషనరు అరుణ్‌కుమార్ ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఇజ్రాయిల్ తీర్మానం ఆమోదించేందుకు
భద్రతా మండలి తిప్పలు!

- ఆసుపత్రులకు అందని ఇంధనం

ఐక్యరాజ్య సమితి : నాలుగుసార్లు విఫలయత్నాల తర్వాత, ఐదవసారైనా ఇజ్రాయిల్ దాడులపై తీర్మానం చేయాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ప్రయత్నిస్తోంది. తీర్మానంలో ఉపయోగించాల్సిన భాషపై ఏకాభిప్రాయం రావడానికి తీవ్రంగా వున్న విభేదాలను అధిగమిస్తారా లేదా అన్నది చూడాల్సి వుంది. అవసరంలో వున్నవారికి సాయం అందించేందుకు వీలుగా గాజా వ్యాప్తంగా మానవతా కారిడార్‌లను తక్షణమే అనుమతించాలని ప్రస్తుత ముసాయిదా తీర్మానం కోరుతోంది. పౌరుల రక్షణ కోసం అంతర్జాతీయ మానవతా చట్టాన్ని అన్ని పక్షాలు అమలు చేయాలని కోరుతోంది. పిల్లలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, బందీలుగా పట్టుకోవడాన్ని నిషేధించాలని కోరుతోంది. దీనిపై చర్చ జరుగుతోంది. భద్రతా మండలి సభ్య దేశమైన మాల్టా ఈ ముసాయిదాను ప్రతిపాదించింది. కాల్పుల విరమణ గురించి ముసాయిదా అస్సలు ప్రస్తావించలేదు. ఇజ్రాయిల్ మారణహోమం గురించి పేర్కొనలేదు. గతంలో నాలుగుసార్లు తీర్మానం ఆమోదించేందుకు ప్రయత్నించినా వీగిపోయాయి. ఇదిలావుండగా, హమాస్ విధ్వంసమే తమ లక్ష్యమని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పునరుద్ఘాటించారు. హమస్‌కు గాజాలో ఎలాంటి స్థావరాలు, ఆశ్రయాలు వుండరాదన్నారు.



అల్‌షిఫా ఆసుపత్రిలో చిన్నారులపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని నిరసిస్తూ రూపొందించిన కార్టూన్

అల్‌షిఫా ఆస్పత్రి వద్ద బాంబుల మోత

అల్‌షిఫా ఆస్పత్రిలో గంటల తరబడి సాగుతున్న కాల్పులు, బాంబుల మోతలతో రోగులు భీతిల్లుతున్నారని డాక్టర్లు పేర్కొన్నారు. మరికొద్ది గంటల్లో టెలికమ్యూనికేషన్ వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన చెందుతున్నారు.

గాజాలోకి మొదటి ఇంధన ట్రక్కు

ఇజ్రాయిల్ ఆంక్షలు అమలవుతున్న తర్వాత మొదటిసారిగా ఇంధన ట్రక్కు గాజాలోకి ప్రవేశించింది. ఇది ఆస్పత్రుల కోసం కాదు. ఐక్యరాజ్య సమితి సహాయ ట్రక్కుల కోసం మాత్రమే ఉద్దేశించింది. రాఫా సరిహద్దు క్రాసింగ్ ద్వారా బుధవారం గాజాలోకి డీజిల్ ట్రక్కు వచ్చింది. ఇది తమ అవసరాలకు సరిపోదని ఐక్యరాజ్య సమితి సహాయక చర్యల సంస్థ తెలిపింది. ఈజిప్ట్ నుండి సగం ట్యాంకర్ మాత్రమే వచ్చిందని, రాఫా నుండి రవాణా చేసే సహాయానికి మాత్రమే వాడాల్సిందిగా ఇజ్రాయిల్ ఆంక్షలు విధించిందని చెప్పారు.

ఆస్పత్రులు కదన రంగాలు కాదు : డబ్ల్యుహెచ్ఒ

ఆస్పత్రులనేవి కదన రంగాలు కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాఖ్యానించింది. ఆస్పత్రుల్లోని రోగులు, సిబ్బంది భద్రతపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అదనామ్ చెప్పారు. యుద్ధాలు, ఘర్షణలు ఎంత తీవ్రంగా సాగుతున్నా ఆరోగ్య వసతులు, ఆరోగ్య కార్యకర్తలు, అంబులెన్సులు, రోగులపై వాటి ప్రభావం వుండరాదని, వాటిని కాపాడటం మన బాధ్యత అన్నారు.

పిఎస్‌యుల రక్షణ ఊసెత్తకపోవడం శోచనీయం

- టిడిపి, జనసేన మేనిఫెస్టోపై 'ఉక్కు' కమిటీ విమర్శ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖ)

టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రభుత్వ రంగ సంస్థ (పిఎస్‌యు)ల పరిరక్షణ గురించి లేకపోవడం శోచనీయమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారంనాటికి 1007వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో ఎస్ఎంఎస్-2 కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ.. 1007 రోజులుగా రాష్ట్రంలో నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేస్తున్న ఉక్కు కార్మికుల దీర్ఘకాలిక సమస్యపై మేనిఫెస్టోలో చోటు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ఉన్న పరిశ్రమల పరిరక్షణ ఊసెత్తకుండా, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ మూతపడితే వందలాది అనుబంధ పరిశ్రమల్లో బతుకుతున్న కార్మికులు రోడ్డును పడతారని తెలిపారు. ఉక్కు తయారీ రంగంలో ప్రయివేటు వారు చొరబడితే టన్ను ధర రూ.లక్ష అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న బొగ్గు గనులను అదానీ, అంబానీలకు ఇచ్చి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని విమర్శించారు. దీనివల్ల విద్యుత్ ధరలు పెరగడమేకాకుండా బొగ్గు కొరతతో వేలాది బొగ్గు ఆధారిత పరిశ్రమలు మూతపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, వి.రాజేంద్రకుమార్, జగదీష్, సత్తిరాజు, చిన్నారావు, ఆర్ అప్పలరాజు, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

2 నెలల్లోగా ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పనులు పూర్తి : సిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పనులు రెండు నెలల్లోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో దుర్గ గుడి అభివృద్ధి కార్యక్రమాలపై సిఎస్ బుధవారం సమీక్ష నిర్వహించారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఘాట్ రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు. టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సిఎస్ సూచించారు. అవసరమైతే కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్నచోట సెన్సార్లను ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై మాస్టర్ ప్రణాళిక అమల్లో భాగంగా చేపడుతున్న ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, మల్టీలెవల్ వాహనాల పార్కింగు విధానం, శివాలయం పునరుద్ధరణ, ప్రసాదం పోటు నిర్మాణ పనుల వివరాలను అధికారులను సిఎస్ అడిగి తెలుసుకున్నారు. దేవాదాయశాఖ కమిషనరు ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో 180 మీటర్ల పొడవున ఈ ఘాట్ రోడ్డును పటిష్టం చేయనున్నట్లు వివరించారు. ఆలయంలో చేపడుతున్న ఇతర అభివృద్ధి పనులను సిఎస్‌కు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు ఎస్ ఢిల్లీరావు, విజయవాడ పోలీస్ కమిషనరు కాంతిరాణా టాటా, విజయవాడ మున్సిపల్ కమిషనరు స్వప్నిల్ దినకర్, దుర్గ గుడి ఇఒ కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజోపయోగ జిఓలను వెబ్‌లో పెడుతున్నాం

- హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి

ప్రజోపయోగమైన జిఓలను వెబ్‌లో పెడుతున్నామని, సాధారణ జిఓలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చాల్సిన అవసరం లేదని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. వైద్య బిల్లులు, పెట్రోల్ అలవెన్సులు మొదలైన వాటి జిఓలు ప్రజలకు అవసరం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది చింతల సుమన్ బుధవారం హైకోర్టుకు తెలియజేశారు. అత్యవసరమైన జిఓలను ఒకరోజులోనే అప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. జిఓలన్నింటినీ అప్‌లోడ్ చేస్తే నష్టం ఏమిటని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందనరావుతో కూడిన డివిజన్ బెంచ్ ప్రశ్నించింది. జిఓలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయకపోవడం సమాచార హక్కు చట్ట నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ నెల్లూరు, గుంటూరు, అనంతపురం, బాపట్ల ప్రాంతాలకు చెందిన జిఎంఎన్ఎస్ దేవి, కె శ్రీనివాసరావు, ఎస్ఆర్ ఆంజనేయులు, సింగయ్య తదితరులు వేర్వేరుగా వేసిన పిల్స్‌ను హైకోర్టు విచారించింది. తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది.

ఉద్యోగాల కోసం
డివైఎఫ్ఐ 'ఇన్సాఫ్ యాత్ర'

బెంగాల్‌లో యువకులు, ప్రజల నుంచి భారీ స్పందన

కోల్‌కతా, బరహంపూర్ : యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) ఆధ్వర్యాన పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన 'ఇన్సాఫ్ యాత్ర'కు భారీ స్పందన లభిస్తోంది. ఈ యాత్రలో యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మీనాక్షి ముఖర్జీ, అధ్యక్షులు ధ్రువజ్యోతి సాహా నాయకత్వాన కూచ్‌బిహార్‌లో ప్రారంభమైన ఈ యాత్ర అలీపుర్ దువార్‌లోని టీ గార్డెన్స్, సిలిగురి టౌన్, ఉత్తర దినాజ్‌పూర్, మాల్దా జిల్లాల మీదుగా సాగింది. ఉత్తర దినాజ్‌పూర్ మాల్దాలోని రాయ్‌గుంగేలో భారీ ర్యాలీలు నిర్వహించారు. మీనాక్షి ముఖర్జీ, ఇతర డివైఎఫ్ఐ నాయకులు ప్రసంగించారు. 13 రోజుల్లో కాలినడకన సుమారు 300 కిలోమీటర్ల మేర ముఖర్జీ యాత్రలో పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో యువకులు ఇతర రాష్ట్రాలలో చిన్న ఉద్యోగాల కోసం వలసపోతున్నారని విమర్శించారు. వీరిలో చాలామంది చనిపోతున్నారని, శవపేటికలలో తిరిగి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉద్యోగాలతోనే ఇలాంటి విషాదాలను నిరోధించవచ్చని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు హక్కుల కోసం కూడా పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫరక్కాలో విద్యుత్ కేంద్రంలోని ఒప్పంద కార్మికుల గురించి ప్రస్తావించారు. 'దేశం, రాష్ట్రంలో జరుగుతున్న అన్ని రకాల అన్యాయాలను ప్రశ్నిస్తున్నాం. జనవరి 7న డివైఎఫ్ఐ బ్రిగేడ్ ర్యాలీలో ఈ సమస్యలను లేవనెత్తుతాం. టిఎంసి, బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలపై డివైఎఫ్ఐ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది' అని ముఖర్జీ స్పష్టం చేశారు. అవినీతి మంత్రులు, నాయకులతో రాష్ట్రంలోని టిఎంసి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బిజెపి మత రాజకీయాలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని డివైఎఫ్ఐ నాయకులు తెలిపారు.

బిసిల ద్రోహి సిఎం జగన్

- కె అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసిల ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో 21 బిసి కులాలకు భౌగోళిక పరిమితులు రద్దు చేయడమంటే వారి వెన్నెముక విరిచినట్లేనని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జీవనోపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లేవారి పరిస్థితులు ఏమిటని ప్రశ్నించారు. కులాలకు ఉన్న పరిమితులు రద్దు చేయడం వల్ల విద్య, వైద్యం, రాజకీయాలతో పాటు అన్ని విధాలా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఒక కులాన్ని ఒక ప్రాంతానికే పరిమితం చేసేందుకు సిఎం కుట్ర పన్నుతున్నారన్నారు.

జగన్ రాష్ట్రం విడిచి పారిపోతారు : బొండా

టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రాష్ట్రం విడిచి పారిపోతారని, చేసిన తప్పులకు కొందరు పోలీసు అధికారులు కోర్టు బోనులో నిలబడక తప్పదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పది నెలల క్రితం పెట్టిన తప్పుడు కేసులో ఇప్పుడు బిటెక్ రవిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

సునాక్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

లండన్ : రిషి సునాక్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బ్రిటన్‌లో ఆశ్రయం కోరుతూ వచ్చిన కొద్దిమందిని ర్వాండాకు పంపాలన్న ప్రభుత్వ ప్రతిపాదిత విధానం చట్టవిరుద్ధమని బ్రిటన్ సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ ఏడాది జూన్‌లో అప్పీల్ కోర్టు తీసుకున్న నిర్ణయంతో సుప్రీం ఏకీభవించింది. ఏమాత్రం సురక్షితం కాని పరిస్థితుల్లో శరణార్థులను బలవంతంగా తమ స్వదేశాలకు పంపించడం ఏమాత్రమూ సురక్షితం కాదని, వారి ప్రాణాలకే ముప్పు పొంచి వుందని సుప్రీం కోర్టు అధ్యక్షుడు జస్టిస్ రాబర్ట్ రీడ్ పేర్కొన్నారు. ర్వాండా శరణార్థుల దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో తీవ్రమైన, వ్యవస్థాగతమైన లోపాలు వున్నాయని తెలిపారు. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకునే పరిస్థితి ప్రస్తుతం ర్వాండా వ్యవస్థలో లేదన్నారు. బ్రిటన్ మాజీ హోం మంత్రి సుయెల్లా బ్రేవర్‌మన్‌కు కూడా ఇది పెద్ద ఎదురుదెబ్బే. ర్వాండాకు వెళ్లే విమానాన్ని చూడాలన్నది తన కల అని ఆమె చాలాసార్లు పేర్కొన్నారు. గతేడాది జూన్‌లో ర్వాండాకు మొదటి విమానం వెళ్లాల్సి వుంది. యూరప్ మానవ హక్కుల కోర్టు జోక్యం చేసుకోవడంతో ఆగింది.

లొంగిపోయిన జుంటా సభ్యులు

- మయన్మార్ రెబెల్స్ వెల్లడి

నెపిడా : డజన్ల సంఖ్యలో మయన్మార్ భద్రతా బలగాలకు చెందిన సభ్యులు లొంగిపోయారని, మరికొంతమందిని అదుపులోకి తీసుకున్నామని రెబెల్స్ తెలిపారు. మరోపక్క దేశంలోని పలు ప్రాంతాల్లో వివిధ తిరుగుబాటు గ్రూపులు జుంటాతో సమన్వయంతో పోరాడుతున్నాయి. ఇప్పటివరకు 28మంది పోలీసులు వారి ఆయుధాలను విడనాడి అరకన్ ఆర్మీ (ఎఎ)కి లొంగిపోయారని, మరో పది మంది సైనికులను అరెస్టు చేశామని పశ్చిమ మయన్మార్‌లోని రాఖినె రాష్ట్రంలో స్వయంప్రతిపత్తి కోసం పోరాడుతున్న గ్రూపు బుధవారం తెలిపింది. మూడు మైనారిటీ గ్రూపులు కలిసి జుంటాపై అక్టోబరు చివరి నుండి పోరాడుతున్నాయి. అందులో ఎఎ ఒకటి. మయన్మార్ ఘర్షణలతో ఇప్పటివరకు 2లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. చైనా సరిహద్దుకు సమీపంలోని ఉత్తర షాన్ రాష్ట్రవ్యాప్తంగా అక్టోబరు 27న పోరాటం ఉధృతమైంది. మూడు తిరుగుబాటు గ్రూపులు కలిసి మయన్మార్ మిలటరీపై దాడులు ఆరంభించాయి. చైనాకు వెళ్లే మూడు కీలకమైన వాణిజ్య మార్గాలను ఈ కూటమి నిరోధించింది. సరిహద్దు కేంద్రాన్ని కూడా స్వాధీనం చేసుకుంది. 2021 తర్వాత జుంటాకు ఎదురైన అతిపెద్ద సైనిక సవాలు ఇదేనని నిపుణులు పేర్కొంటున్నారు.

రికార్డు స్థాయికి వాణిజ్యలోటు

- అక్టోబర్‌లో 31.46 బిలియన్లకు చేరిక
- ఎగిసిన దిగుమతులు

న్యూఢిల్లీ : భారత ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో ఎగిసిపడింది. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో 65.03 బిలియన్ డాలర్ల వాణిజ్య దిగుమతులు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో సరుకుల ఎగుమతులు 33.57 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ గణంకాలు వెల్లడించాయి. దిగుమతులు అధికంగా ఉండటం, ఎగుమతులు తక్కువగా ఉండటంతో రికార్డ్ స్థాయిలో 31.46 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచడంతో పాటు అనేక ఉత్పత్తుల ధరలు పెరగడానికి ఆజ్యం పోసే ప్రమాదం ఉంది. గడిచిన నెలలో 20.50 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకోవచ్చని రాయిటర్స్ పోల్‌లో నిపుణులు అంచనా వేయగా.. ఇది అమాంతం పెరగడం గమనార్హం. 2022 ఇదే అక్టోబర్‌లో 26.31 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. అదే సమయంలో 57.91 బిలియన్ల దిగుమతులు, 31.60 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. 2023 సెప్టెంబర్‌లో 34.47 బిలియన్ల ఎగుమతులు, 53.84 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. ముఖ్యంగా పశ్చిమ దేశాల అభివద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ప్రపంచ వద్ధి మందగించడం వల్ల భారత ఎగుమతులు ప్రభావితమయ్యాయి. ఈ దేశాలు కూడా ద్రవ్యోల్బణం కారణంగా వడ్డీ రేట్లను కఠినతరం చేయడాన్ని చూస్తున్నాయి. ఇది వ్యాపారం, వాణిజ్యంలో మందగమనానికి దారి తీస్తుంది.

"గడిచిన అక్టోబర్‌లో వార్షిక ప్రాతిపదికన బంగారం దిగుమతులు 95 శాతం పెరిగాయి, ఇది వాణిజ్య లోటును పెంచడానికి దారితీసింది. నవంబర్‌లో దీపావళి పండుగ కారణంగా అక్టోబర్‌లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్‌లో దీపావళి జరుపుకున్నాము. 2023లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి." అని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ విలేకరులతో పేర్కొన్నారు.

"వాణిజ్య లోటు పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. గత రెండేళ్లుగా తగ్గుతున్న మూలధన ప్రవాహాలు, అధిక వడ్డీ రేట్ల కారణంగా రూపాయి విలువ పుంజుకోవడానికి కూడా సమయం పట్టవచ్చు. వాణిజ్య లోటును పెంచుతూ ఉంటే, రుణాలు తీసుకునే నిబంధనలు కఠినంగా మారతాయి. దీంతో మన తయారీ రంగాలను మనం ఎలా నిర్వహిస్తాం. ప్రస్తుతం అధిక ఎగుమతులకు డిమాండ్‌ను కనుగొనలేని ఉత్పాదక రంగాల అసమర్థత ఆందోళనకరం. ఎగుమతులను మెరుగుపరచడానికి కొత్త మార్గాలను కనుగొనవలసి ఉంటుంది." అని జెఎన్‌యు ప్రొఫెసర్ బిశ్వజిత్ ధర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్‌లోనూ స్తబ్దత నేపథ్యంలో భారత ఎగుమతులు తగ్గిపోతున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు.

వినోద్ అదానీకి సైప్రస్ 'గోల్డెన్ పాస్‌పోర్ట్'

- 66 మంది భారతీయులకు మంజూరు

న్యూఢిల్లీ : 2014-20 మధ్య కాలంలో 66 మంది భారతీయులు సైప్రస్ పాస్‌పోర్టులు పొందగలిగారు. మూడు నెలల నుండి ఏడాది కాలపరిమితి వరకూ వీరికి పాస్‌పోర్టులు మంజూరయ్యాయి. గోల్డెన్ పాస్‌పోర్ట్ పథకంలో భాగంగా వీరికి వాటిని మంజూరు చేశారు. సైప్రస్ పెట్టుబడి కార్యక్రమంగా పిలిచే గోల్డెన్ పాస్‌పోర్ట్ పథకాన్ని 2017లో ప్రారంభించారు. దీని ప్రకారం ఆర్థికంగా సంపన్నులైన వ్యక్తులకు సైప్రస్ పౌరసత్వం లభిస్తుంది. తద్వారా వారు ఆ దేశంలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు పెట్టవచ్చు. గోల్డెన్ పాస్‌పోర్ట్ పొందిన వారిలో గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కూడా ఉన్నారు. హిండెన్‌బర్గ్ రిసెర్చ్ విచారణలో ఈయన పేరు బయటపడిన విషయం తెలిసిందే. బురప్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఛైర్మన్, వ్యవస్థాపకుడు పంకజ్ ఓస్వాల్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేంద్ర హీరానందని కూడా గోల్డెన్ పాస్‌పోర్టులు పొందారు. ఈ పథకం దుర్వినియోగం అవుతోందని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు, సందేహాస్పద స్వభావం కలిగిన వారు, రాజకీయ ప్రముఖులకు సైప్రస్ పాస్‌పోర్టులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ పథకాన్ని రద్దు చేశారు. 2020 నవంబర్ 1వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది. పెండింగులో ఉన్న దరఖాస్తులను మాత్రం పరిశీలించింది. 2021 జూన్ 9 నుండి ఆ పనిని కూడా ఆపేసింది. 83 మంది పేర్లను సమీక్షిస్తున్నారని, వారి పాస్‌పోర్టులు రద్దయ్యే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది అంతకుముందు రష్యా పౌరులు. వారు తప్పుడు స్టేట్‌మెంట్లు ఇచ్చినందున పాస్‌పోర్టులు రద్దు చేయవచ్చునని ఓ ఆంగ్ల పత్రిక తెలిపింది. ఎంతమంది పౌరసత్వాలు రద్దవుతాయో సైప్రస్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు.

ఆన్‌కాల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ఆర్‌టిసిలో ఆన్‌కాల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపిపిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎపిఎస్ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును బుధవారం ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య కలిసి వినతిపత్రం అందజేశారు. ఎపిఎస్ఆర్‌టిసిలో పనిచేసే ఆన్‌కాల్ డ్రైవర్లందరికీ మోటార్ ట్రాన్స్‌పోర్టు చట్టాలను వర్తింపజేస్తూ ఆర్‌టిసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అలాగే ఇఎస్ఐ, పిఎఫ్‌ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమానపనికి సమాన వేతనం ఇచ్చేలా మినిమమ్ టైమ్ స్కేల్‌ను అమలు చేయాలని కోరారు. చట్టప్రకారం వారాంతపు సెలవులు, జాతీయ సెలవులు, పండగల సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏడాది సర్వీసు వున్న ఆన్‌కాల్ డ్రైవర్లను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. అలాగే రెసిడెన్సియల్ బస్‌పాస్‌లు ఇవ్వాలని కోరారు.

ప్రతిభలో పోటీతత్వం ఏది?

- బ్రిక్స్‌లో 103వ ర్యాంకుకు పడిపోయిన భారత్

న్యూఢిల్లీ : ప్రతిభలో పోటీతత్వానికి సంబంధించిన అంతర్జాతీయ సూచికలో మన దేశం స్థానం మరింత దిగజారింది. బ్రిక్స్ సభ్య దేశాలకు సంబంధించినంత వరకూ పది సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ నెల ప్రారంభంలో 83వ ర్యాంకు నుండి 103వ ర్యాంకుకు పడిపోయింది. మొత్తం 134 బ్రిక్ సభ్య దేశాల తాజా ర్యాంకులను ప్రకటించారు. అల్జీరియా 102వ స్థానంలో, గౌటెమాలా 104వ ర్యాంకులో ఉండగా మన దేశం వాటి మధ్యలో స్థానాన్ని పొందింది. ఈ మూడు దేశాలనూ దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన దేశాలుగా పరిగణించారు. భారత్ కంటే రువాండా, పరాగ్వే, తునీసియా, నమీబియా, బొలీవియా, ఘనా, ఎల్ సాల్వెడార్, గాంబియా, కెన్యా, మొరాకో, ఎస్వతిని దేశాలు మంచి ర్యాంకులు పొందాయి. ప్రతిష్టాత్మక బిజినెస్ స్కూల్స్ ఐఎన్ఎస్ఇఎడి ఈ సూచికను రూపొందించింది. బ్రిక్ దేశాల్లో చైనా 40వ ర్యాంకుతో అగ్ర స్థానంలో నిలవగా, రష్యా 52వ ర్యాంకులో, దక్షిణాఫ్రికా 68వ ర్యాంకులో, బ్రెజిల్ 69వ ర్యాంకులో ఉంది. 2020 వరకూ మన దేశం ప్రతిభకు సంబంధించిన పోటీతత్వంలో మంచి ర్యాంకింగ్‌లోనే కొనసాగింది. ఆ తర్వాత వరుసగా మూడేళ్లుగా తగ్గుతూ వస్తోంది.

అది భూ దోపిడీ 'పాలసీ' : నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భూ దోపిడీ కోసమే వైసిపి ప్రభుత్వం న్యూ ఇండస్ట్రియల్ పాలసీ తీసుకొచ్చిందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితమైన వ్యక్తులకు సంబంధించిన రెండు, మూడు కంపెనీల కోసమే ఈ పాలసీ తీసుకొచ్చారని ఆరోపించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రామాయపట్నం పోర్టు దగ్గర ఇండోసోల్‌కు మొత్తంగా 8,348 ఎకరాలను కట్టబెట్టారని ఆరోపించారు. ఈ సంస్థ సిఎం సన్నిహితులదేనన్నారు.

బోధనా సామగ్రిని సిద్ధం చేసుకోవాలి

- ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ కమిషనరు సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు ముందుగానే ఉపాధ్యాయులు బోధనా సామగ్రిని సిద్ధం చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. విజయవాడలో బుధవారం సైన్స్, గణితం, ఉపాధ్యాయులకు 'మ్యాథ్స్ అండ్ సైన్స్ సిమ్యులేషన్'పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం సైన్స్ పట్ల ఆసక్తి చూపేలా ఉపాధ్యాయులు బోధన ఉండాలన్నారు. సమగ్రశిక్ష ఎస్‌పిడి బి శ్రీనివాసరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం, రాష్ట్ర విద్యా లక్ష్యాలకు అనుగుణంగా టీచర్లకు అనేక శిక్షణలు ఇస్తున్నామని, వాటిన్నిటినీ పాఠశాలల్లో అమలు చేస్తే భావితరాలకు బాటలు వేసిన వారమవుతామని అన్నారు. ఐఐటి మద్రాస్ ప్రవర్తక్ ప్రతినిధి నాగరాజన్ మాట్లాడుతూ.. సైన్స్, గణితం ఉపాధ్యాయులకు సిమ్యులేషన్ కార్యక్రమాన్ని దేశంలోనే ప్రథమంగా రాష్ట్రంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అకడమిక్ మానిటరింగ్ జాయింట్ డైరెక్టరు బి విజయభాస్కర్, పాఠ్యాంశ నిపుణులు, విద్య శక్తి-కల్వినేషన్ కన్వీనరు శివ సుబ్రహ్మణియన్, ఐఐటి మద్రాస్ ప్రవరక్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మేయర్ భర్తపై విచారణకు బాలినేని డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా ఒంగోలు పరిధిలోని మండువవారిపాలెం వద్ద భూ ఆక్రమణల విషయంలో మేయర్ సుజాత భర్త అరుళ్‌రాజు హస్తం ఉందని విమర్శలు వస్తున్నాయని, దీనిపై కూడా విచారణ చేయాలని ఆర్‌డిఒకు, తహశీల్దార్‌కు చెప్పానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేయర్ భర్త తప్పు చేసినా వదిలే ప్రసక్తే లేదన్నారు. కొత్తపట్నం సమీపంలోని బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి నుంచి కొత్తపట్నం బీచ్ వరకు నూతనంగా చేపట్టిన రోడ్డు పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. నకిలీ పట్టాలు, డాక్యుమెంట్లు, భూ ఆక్రమణలు, కబ్జాల ద్వారా భూములు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. తాను 30 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఇలాంటి భూ కబ్జాలు ఎప్పుడూ చూడలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా తన సొంత నియోజకవర్గంలో సిట్ విచారణ వేయించింది కూడా తానేనని చెప్పారు.

బేరీజు వేసుకుని తీర్పు చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారని, ఈ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని నమ్మించేందుకు సిస్గ్గుగా ప్రయత్నించారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి విడతలో 24,900 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించాలనేది లక్ష్యంతో తాను ఇప్పుడు శంకుస్థాపన చేశానని తెలిపారు. కేంద్ర అటవీ పర్యావరణ శాఖ, అటవీ శాఖ అనుమతులు తీసుకున్నామన్నారు. రెండో దశ పనులు పూర్తయితే 1.04 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షమందికి తాగునీరు అందించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని ఏ మాత్రమూ అభివృద్ధి చేయని చంద్రబాబు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా హైదరాబాద్‌కు వెళతారన్నారు. గత నాలుగేళ్లలో తమ ప్రభుత్వం 2.07 లక్షల మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చిందని వివరించారు. 2014లో ఇచ్చిన హామీలు అమలు చేయని వారు మళ్లీ ఇప్పుడు మేనిఫెస్టోకు రిహార్సల్స్ వేస్తున్నారని, టిడిపి, జనసేన కలిసి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, మహిళలతోపాటు పేదలందరికీ 53 నెలలుగా రూ.2.40 లక్షల కోట్లు నేరుగా జమ చేశామన్నారు. ఇతర సంక్షేమ పథకాల ద్వారా మరో రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మొత్తంగా రూ.4.10 లక్షల కోట్లతో ప్రజలకు మేలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, విడదల రజనీ, ఎంపి లావు కృష్ణదేవరాయలు, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది దశాబ్దాల విప్లవకారుడు

ప్రముఖ పాత్రికేయుడు పాలగుమ్మి సాయినాథ్ ఇటీవల వెలువరించిన 'ఆఖరి యోధులు' పుస్తకంలోంచి తీసుకున్న ఇంటర్వ్యూ సంక్షిప్త రూపం ఇది.

సిపిఎం తమిళనాడు రాష్ట్ర మాజీ కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక దేశభక్తుడు ఎన్.శంకరయ్య - దేశ వామపక్ష ఉద్యమంలో ఒక అరుణతార. 1947 ఆగస్టు 14న బ్రిటిష్ జైళ్ల నుంచి బయటికి వచ్చిన వారిలో ఆయన ఒకరు. ఆ రోజు మదురై జైలు నుంచి బయటికి వచ్చీ రాగానే- స్వాతంత్ర్య విజయోత్సవ ప్రదర్శనలో కలిసిపోయిన నవ యువకుడు.

శంకరయ్యను 2019లో కలిశాను. చాలా చురుగ్గా ఉన్నారు. ఆయనలోని మేధాశక్తి ఎక్కడా చెక్కు చెదరలేదు. అప్పటికీ బయటకు వెళ్లి ఉపన్యాసాలు ఇస్తూనే ఉన్నారు. ఆయనతో నా ఇంటర్వ్యూ దాదాపు గంటన్నర పాటు సాగింది. కమ్యూనిస్టుల అంకితభావానికి, దృఢసంకల్పానికి ఆయన మాటలు అద్దం పడతాయి.

"భగత్‌సింగ్‌కి ఉరిశిక్ష విధించిన రోజు రాష్ట్రం మొత్తం అట్టుడిగిపోయింది. వేలాదిమంది జనం రోడ్ల మీదికి వచ్చి ఆందోళనలు చేపట్టారు. కొంత మంది గట్టిగా ఏడ్చేశారు. ఆరోజు జరిగిన ప్రదర్శన ల్లో నేను పాల్గొన్నాను. అప్పుడు నా వయసు తొమ్మిదేళ్లు."

"కాలేజీ రోజుల్లో నాకు వామపక్ష భావాలు గల వారితో స్నేహం కుదిరింది. స్వాతంత్ర్యం రాకుండా సామాజిక సంస్కరణ జరగదని గ్రహించాను. 17 ఏళ్ల వయస్సులో భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడినయ్యాను. ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉంది. పార్టీ అజ్ఞాతంగా పని చేసేది".

"అన్నామలై యూనివర్సిటీలో బ్రిటిష్ వ్యతిరేక నిరసనలో పాల్గొన్న విద్యార్థి అరెస్టును నిరసిస్తూ మధురైలో ఒక సభ జరిగింది. మేము ఆ సందర్భంగా ఒక కరపత్రం విడుదల చేశాం. దాంతో మా అమెరికన్ కళాశాల హాస్టలుపై పోలీసులు దాడి చేశారు. ఆ కరపత్రం ఉన్నందుకు నారాయణ స్వామి అనే మిత్రుడిని అరెస్టు చేశారు. ఆ అరెస్టును కూడా ఖండిస్తూ మేమొక నిరసన ప్రదర్శన చేశాం."

"ఫైనల్ పరీక్షలకు సరిగ్గా 15 రోజుల ముందు - 1941 ఫిబ్రవరి 28న బ్రిటిష్ పోలీసులు నన్ను అరెస్టు చేశారు. ఆపై నేను తిరిగి కళాశాలకు వెళ్లలేదు. నా బిఏ కోర్సు పూర్తి చేయలేదు. నేను దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లినందుకు గర్వపడ్తున్నాను" "నా బుర్రలో స్వాతంత్ర్య సముపార్జన భావన మాత్రమే నాటుకు పోయింది. భవిష్యత్ పాడవుతుందేమో అన్న బెంగ ఎప్పుడూ లేదు. ఆ సమయంలో రాడికల్ విద్యార్థుల లక్ష్యం ఒక్కటే! అదే స్వాతంత్ర్య సముపార్జన. మేము ఉద్యోగాల వేటలో లేము. స్వాతంత్ర్య వేటలో ఉన్నాం."

***

"మధురై జైల్లో 15 రోజులు ఉంచాక నన్ను వెల్లూరు జైలుకు పంపారు. ఆ సమయంలో తమిళనాడు, ఆంధ్ర, కేరళల నుంచి చాలా మందిని ఆ జైలులో నిర్బంధించారు. వారిలో కేరళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రసిద్ధ నాయకుడు కా॥ఎ.కె.గోపాలన్, మరో నాయకుడు కా॥ఇంబిచ్చి బవ, వి.సుబ్బయ్య, జీవానందం తదితరులు ఉన్నారు. మద్రాసు ప్రభుత్వం మమ్మల్ని రెండు బృందాలుగా విడదీసింది. ఒక గ్రూపుకు 'సి' కేటగిరి భత్యం ఇచ్చేవారు. అది నేరం చేసి శిక్ష పడిన వారి కేటగిరి. ఆ పద్ధతికి వ్యతిరేకంగా మేం 19 రోజుల పాటు నిరాహార దీక్ష చేశాం. ఆ జైల్లోనే ప్రత్యేక సెల్లులో కామరాజార్ (కె.కామరాజ్) కూడా ఉండేవారు. ఆ తర్వాత ఆయన మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. నిరాహార దీక్షలో కాంగ్రెస్ పాల్గొనలేదు. "మేము గాంధీ సలహాకు కట్టుబడి ఉన్నాం. జైల్లో ఎలాంటి ఆందోళనలూ చేపట్టం." అని వారు చెప్పేవారు.

వివిధ అంశాలపై గట్టి విభేదాలు ఉన్నా కామరాజార్ కమ్యూనిస్టులకు మంచి మిత్రుడు. ఆయనతో పాటు ఆ సెల్లులో మద్రాసు, తిరునల్వేలి లకు చెందిన కమ్యూనిస్టులు ఉండేవారు. జైల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య పెద్ద పెద్ద వాదనలు చాలా జరిగేవి. కొద్ది రోజుల తర్వాత మాలో ఎనమండుగురిని రాజమండ్రి జైలుకు మార్చారు. ఏప్రిల్ 1942లో జైలు నుంచి విద్యార్థులందరినీ విడిచి పెట్టారు, నన్ను తప్ప. నెల రోజుల పాటు ఒంటరి శిక్ష అనుభవించాను. ఆ సమయంలో చాలా పుస్తకాలు చదివాను."

"కామరాజ్ ఒకసారి కొల్‌కత్తా నుండి తిరిగి వస్తున్నప్పుడు రాజమండ్రి స్టేషన్లో ఆగారు. రాజమండ్రి జైలు నుంచి విడుదలైన నా మిత్రులంతా వెళ్లి కలిసి, శంకరయ్య ఇంకా విడుదల కాలేదని తెలిపారు. ఆయన మద్రాసు చీఫ్ సెక్రెటరీకి ఒక లేఖ రాస్తూ- నన్ను వెల్లూరు జైలుకు మార్చాలని కోరారు. వెల్లూరులో నేను 200 మంది సహచరుల మధ్య ఉండేవాణ్ణి. ఇలా 1947కి ముందూ, ఆ తరువాత నేను ఇలా చాలా జైళ్లకు తిరిగాను. 1943లో ఒకచోట మాజీ దేశాధ్యక్షుడు ఆర్.వెంకట్రామన్‌ను కలిశాను. ఆయన అప్పట్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడే. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. మేమిద్దరం కలిసి చాలా ఏళ్ల పాటు పనిచేశాం."

***

1948లో కమ్యూనిస్టు పార్టీని నిషేధించినప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లాను. 1950లో అరెస్టు చేసి ఏడాది తర్వాత విడుదల చేశారు. ఇండియా-చైనా యుద్ధం సందర్భంగా జరిగిన అరెస్టుల్లో ఏడు నెలల పాటు జైల్లో ఉంచారు. 1965లో ప్రభుత్వం మరోసారి కమ్యూనిస్టులపై విరుచుక పడింది. ఆ సమయంలో మరో 17 నెలలు జైల్లో నిర్బంధించారు."

"తంజావూర్ జైలు నుంచి 1944లో నేను విడుదలయ్యాను. కమ్యూనిస్టు పార్టీ మధురై జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యాను. తర్వాత 22 ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాను."

"1940 దశకం మధ్యలోకి వచ్చే నాటికి మధురై వామపక్ష ఉద్యమానికి ఒక కీలక కేంద్రమయింది. 1946లో పిసి జోషి మధురై వచ్చినప్పుడు జరిగిన సభకు లక్షమంది హాజరయ్యారు. కమ్యూనిస్టులకు ప్రజాదరణ పెరిగి పోతుండటంతో బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులపై మధురై కుట్ర కేసును బనాయించారు. పి.రామమూర్తి అందులో మొదటి ముద్దాయి. నేను రెండవ ముద్దాయిని. మాతో పాటు అనేక మంది కమ్యూనిస్టు నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేశారు. ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులను హత్య చేయడానికి కుట్ర చేస్తున్నామనేది మాపై అభియోగం. బండిలాగే ఒకడిని పోలీసులు ముఖ్య సాక్షిగా పెట్టుకొన్నారు. మేము ఆఫీసులో కూచొని కుట్ర చేస్తుంటే అతడు విన్నాడని కట్టుకథ అల్లారు. పి.రామమూర్తి తన కేసును తనే వాదించి, ఆ బండివాడు ఒక మోసగాడని, చిన్నపాటి దొంగ అని, అనేకసార్లు జైలుశిక్షలు అనుభవించాడని క్రాస్ ఎగ్జామినేషన్‌లో రుజువు చేశారు. ఆ కేసును విన్న ప్రత్యేక జడ్జి ఆగస్టు 14, 1947న సెంట్రల్ జైలుకు వచ్చి, మమ్మల్ని నిర్దోషులుగా విడుదల చేశారు. తప్పుడు కేసు బనాయించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

***

1952 ఎన్నికల్లో రామమూర్తి ఉత్తర మధురై నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా నిలబడ్డారు. నేను ఎన్నికల ప్రచార బాధ్యుడిని. ఆయన జైల్లో ఉండగానే ఫలితాలు వెలువడ్డాయి. మంచి మెజారిటీతో గెలిచారు. మూడు లక్షల మందితో విజయోత్సవ సభ జరిగింది. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొదటి మద్రాసు శాసనసభలో రామమూర్తి ప్రతిపక్ష నాయకుడయ్యారు."

"1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక సంభవించినప్పుడు నేను సిపిఎం వైపు ఉన్నాను. ఆ రోజు సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన వారిలో నేను, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్. అచ్యుతానందన్ మాత్రమే ఈరోజు జీవించి ఉన్నాం"

కార్మికుల, రైతుల పట్ల శంకరయ్యలోని అంకితభావం చెక్కుచెదర లేదు. ఎన్నికల రాజకీయాలకు కమ్యూనిస్టులు ఒకనాడు సరైన సమాధానాలు కనుక్కొంటారనే విశ్వాసం ఆయన మాటల్లో వ్యక్తమైంది. వారు పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలను నిర్మించగలరని ఆయన అన్నారు. 99 ఏళ్ల కా.శంకరయ్య ... ఇంటర్వ్యూ ప్రారంభంలో ఎంత శక్తితో, ఎంత అభిరుచితో ఉన్నారో- ఇంటర్వ్యూ ముగిసినప్పుడు కూడా ఆయన అదే శక్తి, అదే అభిరుచితో ఉన్నారు. భగత్‌సింగ్ త్యాగంతో తొమ్మిదేళ్ల వయస్సులో ఎంత ఉత్తేజితుడయ్యారో 99 ఏళ్ల వయస్సులోనూ ఆయన అదే ఆత్మవిశ్వాసంతో ఉన్నారు.



ప్రజాపక్ష మేధావి .. నిస్వార్థ నేత ...

శంకరయ్యతో మా మొదటి ఇంటర్వ్యూను పీపుల్స్ ఆర్కైవ్ ఆఫ్ రూరల్ ఇండియా (పరి)లో 2020 జులై 20న పోస్టు చేశాం. ఆ తర్వాత ఏడాది లోపల తమిళనాడు ప్రజలు ఎం.కె.స్టాలిన్ నాయకత్వంలోని డిఎంకె ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారు. ఆ ప్రభుత్వం తొలి పనుల్లో ఒకటి తగైసాల్ తమిజార్ అవార్డును నెలకొల్పడం. రాష్ట్రస్థాయి లో అదే అత్యున్నత అవార్డు. తమిళనాడుకు, తమిళ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన విశిష్ట వ్యక్తికి ఇచ్చే అవార్డు అది. ఆ అవార్డును మొట్టమొదట అందుకొన్నది శంకరయ్య. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ముఖ్యమంత్రి స్టాలిన్ క్రోంపేట్‌లోని శంకరయ్య ఇంటికి వచ్చి ఆ అవార్డును అందచేశారు. అప్పటికి వంద సంవత్సరాల వయసుకు చేరనున్న శంకరయ్య అవార్డును అంగీకరించారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డుతో ఇచ్చే రు.10 లక్షల నగదును తీసుకోవడానికి నిరాకరించారు. ఆ డబ్బును కోవిడ్ బాధితుల కోసం ఖర్చు చేయమని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. ఆయన 1972లో స్వాతంత్ర్య సమర యోధుల పెన్షన్ తీసుకోవడానికి కూడా నిరాకరించారు. **"మేము స్వాతంత్ర్యం కోసం పోరాడాం. పింఛన్ కోసం కాదు"** అని ఒకసారి చెప్పారు.

అమెరికన్ క్రిష్టియన్ కళాశాల అత్యుత్తమ విద్యార్థుల్లో ఆయన ఒకరు. ఆయన దగ్గర డిగ్రీ లేదంటే అందుకు కారణం ఫైనల్ పరీక్షలకు కొద్దిగా ముందు ఆయన దేశం కోసం జైలు వెళ్లడమే! ఆయనకు గౌరవ డిగ్రీ ఇవ్వాలని మధురై విశ్వవిద్యాలయం కొంతకాలం క్రితం నిర్ణయించింది. కానీ, ఆ ఫైలును బిజెపికి తోలుబొమ్మలా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నరు తన వద్దే తొక్కి పెట్టి ఉంచుకున్నారు. కమ్యూనిస్టుల పట్ల కాషాయ నేతలకున్న విద్వేష భావానికి అదొక ఉదాహరణగా నిలుస్తుంది. ప్రజాపక్ష మేధావి శంకరయ్య గౌరవం, విజ్ఞానం ఆ డిగ్రీ కన్నా కొన్ని లక్షల రెట్ల ఎత్తులో ఉన్నాయి.

కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- **36మంది బస్సు ప్రయాణికుల దుర్మరణం**

జమ్మూ : జమ్ము కాశ్మీర్ చినాబ్ లోయలోని దొడా జిల్లాలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 36మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 19మంది తీవ్రంగా గాయపడ్డారు. 300 అడుగుల లోతైన గోతిలో బస్సు పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాలు ముందుగానే చెక్‌పాయింట్‌ను దాటిన బస్సు ఒక్కసారిగా రోడ్డుపై నుండి జారి అస్సార్ ఏరియాలోని లోయలో పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదానికి గల కారణమేంటో వెంటనే తెలియరాలేదు. పెద్ద పెద్ద రాళ్లను ఢీకొడుతూ కిందికి పడటంతో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన పట్ల ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించినవారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు అందజేయనున్నట్లు పిఎంఒ ఎక్స్‌లో పోస్టు చేసింది. జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు. బాధితులకు అవసరమైన సాయాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అభివృద్ధి గురించి పదేపదే మాట్లాడే కన్నా ప్రజా భద్రతకు సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నేత గులాం నబీ అజాద్ కోరారు.

తరిగామి సంతాపం

ఘోర రోడ్డు ప్రమాదం పట్ల సిపిఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దొడా జిల్లా మృత్యుకుహరంగా మారిందని, ఇటువంటి ప్రమాదాలు సర్వ సాధారణమై పోతున్నాయని అన్నారు. ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేందుకు వేసిన కమిటీ సిఫార్సులు చేసినా ఇంతవరకు వాటిని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సంతాపాలు, సానుభూతులు వ్యక్తం చేస్తే సరిపోదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు అధ్యయనం చేయాలని కోరారు. బాధితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు.

శాన్‌ఫ్రాన్సిస్కో చేరుకున్న జిన్‌పింగ్

శాన్‌ఫ్రాన్సిస్కో : చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం శాన్‌ఫ్రాన్సిస్కోకు చేరుకున్నారు. ఈ వారంలో జరగనున్న అపెక్ ఆర్థిక నేతల సమావేశంలో పాల్గొనేందుకు ఆయన అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ఆయన ముఖాముఖి చర్చలు జరపనున్నారు. ఈ చర్చల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు సుస్థిరపడేందుకు అవకాశం వుంటుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రికవరీకి కొత్త ఊపును ఇవ్వడానికి వీలు వుంటుందని ఆశిస్తున్నారు. చైనా నేతకు స్వాగతం పలికిన వారిలో అమెరికా ఆర్థిక మంత్రి జానెట్ యెలెన్, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్‌లు వున్నారు. వీధుల్లో విద్యార్థులు, పౌరులు ఇరు దేశాల పతాకాలు చేబూని జిన్‌పింగ్‌కు స్వాగతం పలికారు. ఈ పర్యటన వల్ల ఇరు దేశాలకు సమాన లబ్ధి జరుగుతుందని ఆశిస్తున్నట్లు మీడియా వార్తలు పేర్కొంటున్నాయి. అమెరికాలోనే అతిపెద్ద దైన శాన్‌ఫ్రాన్సిస్కోలోని చైనా టౌన్‌కు, అలాగే ఉత్తర అమెరికాలోని అత్యంత పాతదైన చైనా టౌన్‌కు జిన్‌పింగ్‌ను ఆహ్వానించేందుకు సర్వం సన్నద్ధమయ్యాయి. ఇక్కడ గల చైనీయులకు ఇది చాలా ఆనందకరమైన అంశమని చైనీయులు వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు లబ్ధి పొందేలా నేతలిరువురు కూర్చుని సమగ్రంగా, కూలంకషంగా చర్చలు జరపాలని వారు కోరుకుంటున్నారు.

21వ శతాబ్దపు సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలి

ఐక్యరాజ్య సమితి పనితీరుపై భారత్

న్యూయార్క్ : 21వ శతాబ్దపు భౌగోళిక, రాజకీయ సవాళ్లను ఐక్యరాజ్య సమితి దీటుగా ఎదుర్కోవాలని భారత్ పేర్కొంది. బహుళవాదం ద్వారా పలు దేశాల సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కోరింది. తద్వారా ఐక్యరాజ్య సమితి తన నాయకత్వాన్ని పునరుద్ధరించుకోగలుగుతుందని పేర్కొంది. ఐక్యరాజ్య సమితి ప్రధాన చర్చా వేదికగా, విధాన రూపకల్పన, ప్రాతినిధ్య సంస్థగా జనరల్ అసెంబ్లీ తన స్థానాన్ని పునర్వ్యవస్థీకరించుకోవాలని భారత్ ఎప్పుడూ కోరుతూ వస్తోందని ఐక్యరాజ్య సమితిలో భారత్ కౌన్సెలర్ ప్రతీక్ మాథుర్ మంగళవారం పేర్కొన్నారు. 'జనరల్ అసెంబ్లీ కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ'పై జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని దేశాలు సమిష్టి వాణిని వినిపిస్తున్నప్పటికీ జనరల్ అసెంబ్లీ, దాని సభ్య దేశాలు కాలానుగుణ్యతను కోల్పోతున్నాయన్న నింద వుందని, మనం దాన్ని అనుమతించాల్సిందేనని అన్నారు. పైగా, భద్రతా మండలిలో కొన్ని అంశాలపై చర్చ జరుగుతున్న తీరు జనరల్ అసెంబ్లీ పాత్ర, అధికారాలను నొక్కి చెబుతున్నాయని చెప్పారు.

సహారా వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ కన్నుమూత

న్యూఢిల్లీ : సహారా గ్రూపు అధినేత, వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి మరణించారు. 75 ఏళ్ల రాయ్ ముంబయిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో పలు దీర్ఘకాల రోగాలకు తోడు గుండె పోటుతో కన్ను మూశారు. బీహార్‌లోని ఆరారియాలో 1948 జూన్ 10న జన్మించిన రాయ్.. గోరఖ్‌పూర్‌లోని ప్రభుత్వ టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. 1976లో నష్టాల్లోని ఒక చిన్న చిట్‌ఫండ్ సంస్థను కొనుగోలు చేసి.. అనంతరం సహారా పరివార్‌గా మార్చి వ్యాపారంలోకి వచ్చారు. ఈ తర్వాత ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, మీడియా, ఆతిథ్య రంగాల్లోకి ప్రవేశించారు. కాగా.. 2011 సమయంలో రెండు సహారా రియల్ ఎస్టేట్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి వేల కోట్లు సమీకరించాయి. దీనిపై సెబీ విచారణ జరపడం.. కేసు సుప్రీంకోర్టుకు చేరడంతో సహారా ప్రతిష్ట చాలా వరకు మసకబారింది. మదుపర్ల నుంచి సమీకరించిన కోట్ల కొద్దీ నగదును రిఫండ్ చేయాల్సిం దిగా సెబీ కోరగా ఆయన విస్మరించారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఆయన్ను తిహార్ జైలుకు పంపింది. ప్రస్తుతం పెరోల్‌పై బయట ఉన్నారు.

'కాపీ పేస్ట్.. హిందీ రుద్దడం'

క్రిమినల్ బిల్లులపై ప్రతిపక్ష ఎంపిల అసమ్మతి పత్రాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మూడు కొత్త క్రిమినల్ బిల్లులను పరిశీలించేందుకు నియమించిన హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఎనిమిదిమంది ప్రతిపక్ష ఎంపిలు అసమ్మతి నోట్‌లు ఇచ్చారు. కొత్త చట్టాలు ప్రస్తుత చట్టాలకు 'ఎక్కువగా కాపీ, పేస్ట్' అని పేర్కొన్నారు. హిందీ పేర్లను వ్యతిరేకించారు. సంప్రదింపులు లేకపోవడం, డొమైన్ నిపుణుల అభిప్రాయాల వైవిధ్యాన్ని ప్రతిపక్ష ఎంపిలు ప్రశ్నించారు. మూడు కొత్త బిల్లులతో సహా భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)-1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు, భారతీయ సాక్ష్యం చట్టం (ఇఎ)-1872 స్థానంలో భారతీయ సాక్ష్యా అధినియం బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి)-1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిల్లులను ఆగస్టు 11న పార్లమెంటులో ప్రవేశపెట్టారు.బిల్లులను 31 మంది సభ్యుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపారు. అది గత వారం తన నివేదికను ఆమోదించింది. ఈ కమిటీకి బిజెపి ఎంపి బ్రిజ్‌లాల్ నేతృత్వం వహించారు. అసమ్మతి నోట్లు ఇచ్చిన ఎనిమిదిమంది ఎంపిలలో కాంగ్రెస్ ఎంపి, మాజీ హోం మంత్రి పి చిదంబరం, ఆ పార్టీ ఎంపిలు అధీర్ రంజన్ చౌదరి, రవ్‌నీత్ సింగ్, దిగ్విజయ్ సింగ్, డిఎంకె ఎంపిలు ఎన్ఆర్ ఎలాంగో, దయానిధి మారన్, టిఎంసి ఎంపిలు డెరెక్ ఓబ్రియన్, కకోలి ఘోష్ దస్తిదార్ ఉన్నారు. మూడు బిల్లులపై చిదంబరం, ఓబ్రియన్, ఘోష్ దస్తిదార్ తన అసమ్మతి నోట్‌లలో అవి ప్రస్తుతం ఉన్న చట్టాలకు 'బిల్లుల్లో 93 శాతం కాపీ, పేస్ట్' అని పేర్కొన్నారు. తమ అసమ్మతి నోట్‌లో దాదాపు ప్రతిపక్ష ఎంపిలందరూ బిల్లుల హిందీ పేర్లకు వ్యతిరేకంగా రాశారు. బిల్లుల రూపకల్పనలో సరైన సంప్రదింపులు జరగలేదని ప్రతిపక్ష ఎంపిలు అసమ్మతి పత్రాలలో విమర్శించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఉంగుటూరు బ్రాంచ్ (1530) డి.నెం.1-301, గాంధీ విగ్రహం దగ్గర, ఉంగుటూరు, ఆంధ్రప్రదేశ్-521312

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: పోతినేని మురళీ కృష్ణ & పోతినేని భవాని** వారిని నోటీసులో ఉదహరించబడిన చెల్లించవలసిన బకాయి సొమ్ము **అకౌంట్ నెం.1530661000005** క్రింద **రూ. 4,46,960.24 (అక్షరాల నాలుగు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మరియు ఇరవై నాలుగు పైసలు)** మరియు **అకౌంట్ నెం. 1530619009627** క్రింద **రూ. 1,98,412.50 (అక్షరాల ఒక లక్ష తొంభై ఎనిమిది వేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మరియు యాభై పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **04.04.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **13.11.2023 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి తేది. 13.11.2023 నాటికి బకాయి **రూ. 7,27,086.98/-** + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, గారపాడు గ్రామం, డోర్ నెం. 2-6, ఆర్.ఎస్. నెం. 78/4, ప్లాట్ నెం.3 నందు మొత్తం **ఎ. 0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥ విస్తీర్ణం స్థలం మరియు అందులోని ఆర్‌సిసి చుట్టిల్లు, ఆర్‌సిసి రూఫ్ట్ బిల్డింగ్. హద్దులు:** తూర్పు: పోరంబోకు బోదె, దక్షిణం: పాతూరి వీరభద్రరావు ఇల్లు, పడమర: దూళ్ల కృష్ణ, దూళ్ల రామారావు ఇళ్లు మరియు బజారు, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.

తేది: 13.11.2023, ప్రదేశం: ఉంగుటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎన్.టి.ఆర్ సర్కిల్ బ్రాంచ్ (13751) ఎన్.టి.ఆర్ సర్కిల్, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2495173

మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టబద్ధమైన వారసులు /హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **చట్టపరమైన వారసుడు: శ్రీ గోపాల్ లాల్ తపాడియా, తండ్రి: లేటు మురళీధర్,** ఫ్లాట్ నెం. 501, 4వ అంతస్తు, పూర్ణచంద్ర అపార్ట్‌మెంట్స్, బోయపాటి వెంకట రత్నం వీధి, మొగల్‌రాజపురం, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -520010.
2. **చట్టపరమైన వారసురాలు: చంద్రకాంత తపాడియా, భర్త: లేటు మురళీధర్,** డోర్ నెం. 11 56 43, శివాలయం వీధి, కెజి మార్కెట్ వన్‌టౌన్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001.

డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా విజయవాడ ఎన్‌టిఆర్ సర్కిల్ బ్రాంచ్ నుండి శ్రీ గోపాల్ లాల్ తపాడియా పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	వడ్డీతో కలిపి ఈ తేది నాటికి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 37517740000134	రూ. 23,00,000/- తేది: 29/03/2014	రూ.19,35,458.80/-	7.90%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 28/09/2023 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.19,35,458.80 (అక్షరాల పంతొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్(8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి
కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ టౌన్, మొగల్‌రాజపురం, బోయపాటి వెంకట రత్నం వీధి, క్రొత్త అసెస్‌మెంట్ నెం. 208157, 204886, పాత అసెస్‌మెంట్ నెం 24886A,208156, ఆర్.ఎస్‌నెం. 17/1 భాగం, డోర్ నెం. 32-9-12, 32-9-12A నందు మొత్తం 754 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 75.4 చ॥గ॥ స్థలం. హద్దులు: తూర్పు: ముక్కామల నరసమ్మ ఆస్తి, దక్షిణం: మల్లినేని సాంబశివరావు మరియు ఇతరుల ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. పైన తెలిపిన స్థలంలోని "పూర్ణచంద్ర అపార్ట్‌మెంట్స్", 4వ అంతస్తులో 1569 చ॥అ॥ ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియా, కారు పార్కింగ్ ఏరియా, 300 చ॥అ॥ డ్రైవ్ దారి కలిగిన ఫ్లాట్ నెం. 501 అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి దారి, ఉత్తరం: శూన్యాకాశం.

తేది: 31-10-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ముత్రిబందం బ్రాంచ్ (13742) డోర్ నెం. 1/53, మెయిన్ రోడ్డు, ముత్రిబందం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. ☎ 9440127246

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టంగా" పరిగణించబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ పఠాన్ జిలాని ఖాన్ & శ్రీమతి పఠాన్ ముంతాజ్ బేగం** వారిని నోటీసులో ఉదహరించబడిన చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 2,66,647.94/- (అక్షరాల రెండు లక్షల అరవై ఆరు వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **18.07.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత(లు) సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **13.11.2023 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

యావన్మంది ప్రజానీకమును మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)ను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి తేది. 13.11.2023 నాటికి బకాయి **రూ. 2,83,399.92/-** + వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, కానుమోలు సబ్-రిజిస్ట్రీ, ముత్రిబంధం గ్రామం, ఆర్.ఎస్. నెం. 80/4, డి.నెం. 4-6 నందు **261 చ॥గ॥ ఇంటి ఖాళీ స్థలం మరియు అందులోని టైల్డ్ ఇల్లు. హద్దులు:** తూర్పు: పంచాయితీ బజారు, దక్షిణం: శ్రీ మరీదు శోభనాద్రి స్థలం, పడమర: శ్రీ పుట్టా శ్రీనివాసరావు స్థలం, ఉత్తరం: బంగారమ్మ స్థలం.

తేది: 13.11.2023, ప్రదేశం: ముత్రిబందం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
గూడవల్లి బ్రాంచి (22891) గూడవల్లి (గ్రా), విజయవాడ రూరల్ (మం) కృష్ణా జిల్లా - 521104

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీ సాంబయ్య రాజమహేంద్రవరపు (ఋణగ్రహీత), తండ్రి : కోటి లింగదేవిర, డి.నెం. 3-56, 3-115 (పాత), కోదండరామాలయం దగ్గర, బుద్ధవరం రోడ్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం - 521102. **2) శ్రీమతి సత్య శ్రీ రాజమహేంద్రవరపు (సహ అప్లికెంట్),** భర్త : సాంబయ్య రాజమహేంద్రవరపు, డి.నెం. 3-56, 3-115 (పాత), కోదండరామాలయం దగ్గర, బుద్ధవరం రోడ్డు, కేసరపల్లి గ్రామం, గన్నవరం - 521102

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ (రూ)	తేది 03-11-2023 నాటికి బకాయి మొత్తం
Property Term Loan 228930100014949	12,60,000/-	14,70,862.97

ప్రాథమిక హామీ : శ్రీ సాంబయ్య రాజమహేంద్రవరపు గారి పేరిట గన్నవరం మండలం, కేసరిపల్లి గ్రామం, బుద్ధవరం రోడ్డు, కోదండ రామాలయం దగ్గర, డి.నెం. 3-56, ఆర్.ఎస్.నెం. 211/2 వద్ద 157.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు : ఐటమ్ నెం. 1 (డాక్యుమెంట్ నెం. 3197/2001 - 49 చ॥గ॥) తూర్పు :** పంచాయితీ బజారు, **దక్షిణం :** క్లైమెంట్ ఆస్తి, **పడమర :** చిల్లా తాత గారి ఆస్తి, **ఉత్తరం :** పఠాన్ నన్నె సాహెబ్ గారి ఆస్తి. **ఐటమ్ నెం. 2 (డాక్యుమెంట్ నెం. 1794/2001 - -112.50 చ॥గ॥) తూర్పు :** పంచాయితీ బజారు, **దక్షిణం :** ముస్తఫా ఖాన్ గారి ఆస్తి, **పడమర :** చిల్లా తాత గారి ఆస్తి, **ఉత్తరం :** మద్దిరాల శేషారత్నం మరియు ఆర్‌వి రాఘవేంద్ర వరప్రసాద్ గార్ల ఆస్తి

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ప్రాపర్టీ టర్మ్‌లోన్ **అకౌంట్ క్రింద మా గూడవల్లి బ్రాంచి** వద్ద నున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 29-10-2023 న నిరర్ధక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 04-11-2023 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజారక్షణ భేరీ బహిరంగ సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఏచూరి

రెడ్‌షర్ట్స్ దళానికి నేతృత్వం వహించిన బృందం

మహాప్రదర్శన అగ్రభాగాన రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను చదువుతున్న ఏచూరి, శ్రీనివాసరావు

ప్రజారక్షణ భేరి దృశ్యమాలిక

మహాప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కోలాట బృందం

రెడ్‌షర్ట్స్ వలంటీర్లతో మేముసైతం

పిట్టకొంచెం..కూత ఘనం : పిడికిలి బిగించి గొంతు కలిపిన బుజ్జాయి

గిరిజన నృత్యకళాకారులతో ఏచూరి, రాఘవులు, శ్రీనివాసరావు, బాబూరావు

కృష్ణ సంస్మరణ సభలో మహేష్ భావోద్వేగం

గతేడాది నవంబర్ 15న నటుడు కృష్ణ తొలి వర్ధంతి సభలు బుధవారం ఏర్పాటు చేశారు. ఆయనను స్మరించుకుంటూ అభిమానులు, కుటుంబసభ్యులు, ప్రముఖులు నివాళ్లు అర్పించారు. మహేష్ బాబు, కుటుంబం హైదరాబాద్‌లో సంస్మరణదినం నిర్వహించారు. ఈ సందర్భంగా తండ్రికి నివాళులు అర్పిస్తూ మహేష్ ఎమోషనల్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఘట్టమనేని కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

విశ్వక్‌సేన్‌కు గాయాలు

విశ్వక్‌సేన్ నటిస్తోన్న తాజా చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణలో ఉంది. తాజాగా యాక్షన్ సన్నివేశాలను షూట్ చేస్తున్నారు. ఈ షూట్ విశ్వక్ సేన్ గాయపడినట్లు తెలుస్తోంది. ఫైటింగ్ సీన్స్ రిహార్సల్ చేస్తోన్న సమయంలో ఆయన ప్రమాదవశాత్తు లారీ పైనుంచి జారీ కింద పడ్డారు. దీంతో ఆయన కాలుకు గాయమైంది. కొన్ని రోజుల క్రితం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతడు కోలుకుని తిరిగి షూట్‌లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు తాజాగా బయటకు వచ్చేసరికి ఇప్పుడీ వార్త వైరల్ అవుతోంది. కష్ణచైతన్య దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

క్రికెట్ నేపథ్యంలోనే నా తరువాతి సినిమా

'క్రికెట్ నేపథ్యంలోనే నా తర్వాతి కథ ఉండనుంది. క్రికెట్ దిగ్గజం సచిన్, మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లిని స్ఫూర్తిగా తీసుకుని పాత్రలు క్రియేట్ చేస్తున్నా. క్రికెట్ అంటే అమితంగా ఇష్టపడే ఇద్దరు స్నేహితుల కథగా దీనిని తీర్చిదిద్దనున్నా' అని గౌతమ్ మేనన్ అంటున్నారు. 'ధ్రువ నక్షత్రం' సినిమా ప్రమోషన్లలో పాల్గొంటున్న ఆయన ఓ కార్యక్రమంలో

'వారాహి' టైటిల్‌తో సుమంత్ చిత్రం

సుమంత్ హీరోగా తెరకెక్కుతోన్న తాజా చిత్రానికి టైటిల్ ప్రకటించారు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి' టైటిల్‌ని ఫిక్స్ చేశారు. జాగర్లపూడి సంతోష్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. మీనాక్షి హీరోయిన్‌గా చేస్తున్నారు. కాలిపు మధు, ఎం సుబ్బారెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభించారు. త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందని చిత్రబృందం ఈ సందర్భంగా తెలిపింది.

ఇప్పుడు పరిస్థితి మారింది

'బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్స్, ప్రొడ్యూసర్స్ వారసులు తెరంగేట్రం చేస్తే వాళ్లకు వెంటనే ఎక్కువగా అవకాశాలు వస్తాయి. కానీ ఎప్పుడు సొంతవారికే కాకుండా.. బయటి వ్యక్తులకు.. ప్రతిభ ఉన్నవారికి కూడా ఇండస్ట్రీలో చోటు కల్పించాలి. అందరికీ సమాన అవకాశాలను ఇవ్వడం ప్రారంభిస్తే పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుంది. అలాగే ఇండస్ట్రీ బయటి వ్యక్తులకు అందుబాటులోకి వస్తుంది. కానీ గతంతో పోలిస్తే ఇప్పుడు ఇండస్ట్రీలో పరిస్థితులు మారాయి. పెద్ద స్టార్స్ కంటే ప్రపంచం ఇప్పుడు ప్రతిభ ఉన్నవారి వైపు , కొత్త స్క్రిప్ట్‌ల వైపు మొగ్గు చూపుతోంది" అంటున్నారు బాలీవుడ్ నటి కృతిసనన్. మోడలింగ్ నుంచి బాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఎదగడం గురించి ఆమె ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పైవిధంగా మాట్లాడారు.

నా వల్లే షూటింగ్ ఆలస్యమైంది

'ఈ సినిమా షూటింగ్ సమయంలో నేను ఇంట్లో కాలుజారి పడిపోయాను. కాలు విరిగిపోయింది, నాలుగు నెలలు విశ్రాంతి అవసరం అని డాక్టర్లు చెప్పారు. అప్పుడు నన్ను సినిమాలో నుండి తీసేస్తారు అనుకున్నా. కానీ ఈ సినిమా నిర్మాత, దర్శకులు మాత్రం నా కోసం ఆగారు, అందుకే సినిమా జాప్యం జరిగింది' అంటున్నాడు రాహుల్ విజయ్. గీత ఆర్ట్స్ 2 బ్యానర్‌లో బన్నీ వాసు నిర్మిస్తున్న తాజా చిత్రం 'కోటబొమ్మాళి పీఎస్'. ఈ సినిమా షూటింగ్ చాలా రోజుల నుండి జరుగుతోంది. దీనిపై రాహుల్ తనవల్లే సినిమా ఆలస్యమైందని చెప్పారు. ఈ సినిమాలో శ్రీకాంత్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. వరలక్ష్మి శరత్ కుమార్, మురళి శర్మ కీలకపాత్రలు చేశారు. తేజ మార్ని దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్

- కోహ్లి, శ్రేయస్ సెంచరీలు
- షమీ కెరీర్‌లో బెస్ట్ బౌలింగ్
- సెమీస్‌లో న్యూజిలాండ్‌పై 70పరుగుల తేడాతో గెలుపు
- వరుసగా 10వ గెలుపుతో టీమిండియా రికార్డు

ముంబయి: 13వ ఐసిసి వన్డే ప్రపంచ కప్ ఫైనల్లోకి టీమిండియా దూసుకెళ్లింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 397పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. విరాట్ కోహ్లి (117), శ్రేయస్(107) సెంచరీలతో కదం తొక్కారు. ఛేదనలో న్యూజిలాండ్ జట్టు 48.5ఓవర్లలో 327పరుగులకు ఆలౌటైంది. మహ్మద్ షమీ(7/57) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో మెరిసాడు. 2011లో 2వ సారి వన్డే ప్రపంచకప్‌ను నెగ్గిన టీమిండియా.. 3వ టైటిల్‌ను చేజిక్కించుకొనేందుకు మెట్టు దూరంలో నిలిచింది. టాస్ గెలిచిన రోహిత్ శర్మ తొలిగా బ్యాటింగ్‌కు మొగ్గు చూపాడు. విరాట్ కోహ్లి (117; 113 బంతుల్లో, 9ఫోర్లు, 2సిక్సర్లు) రికార్డు సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ (105; 70 బంతుల్లో, 4ఫోర్లు, 8సిక్సర్లు) సెంచరీలతో కదం తొక్కారు. వీరికి తోడు కెప్టెన్ రోహిత్ శర్మ (47; 29 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లు)కి తోడు శుభ్‌మన్ గిల్ (80నాటౌట్, 66బంతుల్లో, 8ఫోర్లు, 3సిక్సర్లు) బ్యాటింగ్‌లో మెరిసారు. 2వ వికెట్‌కు కోహ్లి-గిల్-శ్రేయస్ కలిసి ఏకంగా 256పరుగులు జతచేశారు. దీంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో కూడా రాణించడంతో కివీస్ ఎదుట భారత్ భారీ లక్ష్యాన్ని నిలిపింది. సోథీకి మూడు, బౌల్ట్‌కు ఒక వికెట్ దక్కాయి. ఛేదనలో భాగంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ధాటిగానే ప్రారంభించింది. తొలి రెండు వికెట్లను 39పరుగులకే కోల్పోయి కివీస్ జట్టు 3వ వికెట్‌కు మిఛెల్-విలియమ్సన్ కలి 189పరుగులు జతచేశారు. ఈ క్రమంలో మిఛెల్(134) సెంచరీతో కదం తొక్కగా.. కెప్టెన్ విలియమ్సన్(69) అర్ధసెంచరీతో మెరిసాడు.

కోహ్లి, అయ్యర్ సెంచరీలు..

గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడంతో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. కోహ్లి 59 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకుని గేర్ మార్చాడు. మరోవైపు శాంట్నర్ వేసిన 37వ ఓవర్లో రెండో బంతికి సింగిల్ తీసిన శ్రేయస్.. అర్ధ సెంచరీ చేశాడు. ఈ ఇద్దరి దూకుడుతో భారత్ స్కోరు 40ఓవర్లకే 287 పరుగులకు చేరింది. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో నాలుగో బంతికి రెండు పరుగులు తీయడంతో కోహ్లి సెంచరీ పూర్తయింది. వన్డేలలో కోహ్లికి ఇది 50వ సెంచరీ. తద్వారా సచిన్ వన్డేలలో సాధించిన 49 శతకాల రికార్డును బ్రేక్ చేశాడు. శతకం ముగిసిన వెంటనే సౌథీ వేసిన 44వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కాన్వేకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

షమీ కెరీర్ బెస్ట్..

న్యూజిలాండ్ జట్టు లక్ష్యాన్ని ఛేదించే దిశగా వెళ్తున్న దశలో మహ్మద్ షమీ అద్భుత బౌలింగ్‌తో అలరించాడు. వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా తరపున అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను షమీ తన పేర లిఖించుకున్నాడు. న్యూజిలాండ్ జట్టు 42.4 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 295పరుగులు చేసి విజయానికి చేరువ అవుతున్న దశలో షమీ ఒక్కసారిగా నిప్పులు చెరిగాడు. కెరీర్ బెస్ట్ (7/57) బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. షమీ నిప్పులు చెరిగే బౌలింగ్‌కు న్యూజిలాండ్ జట్టు 48.5 ఓవర్లలో 327పరుగులకు కుప్పకూలింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షమీకి లభించింది.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ (సి)విలియమ్సన్ (బి)సోథీ 47, శుభ్‌మన్ (నాటౌట్) 80, కోహ్లి (సి)కాన్వే (బి)సోథీ 117, శ్రేయస్ (సి)మిఛెల్ (బి)బౌల్ట్ 105, కెఎల్ రాహుల్ (నాటౌట్) 39, సూర్యకుమార్ యాదవ్ (సి)ఫిలిప్స్ (బి)సోథీ 1, అదనం 8. (50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి) 397పరుగులు. **వికెట్ల పతనం:** 1/71, 2/327, 3/381, 4/382 **బౌలింగ్:** బౌల్ట్ 10-0-86-1, సోథీ 10-0-100-3, సాంట్నర్ 10-1-51-0, ఫెర్గుసన్ 8-0-65-0, రచిన్ రవీంద్ర 7-0-60-0, ఫిలిప్స్ 5-0-33-0

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి)కెఎల్ రాహుల్ (బి)షమీ 13, రవీంద్ర (సి)రాహుల్ (బి)షమీ 13, విలియమ్సన్ (సి)సూర్యకుమార్ (బి)షమీ 69, మిఛెల్ (సి)జడేజా (బి)షమీ 134, లాథమ్ (ఎల్‌బి)షమీ 0, ఫిలిప్స్ (సి)జడేజా (బి)బుమ్రా 41, ఛాప్మన్ (సి)జడేజా (బి)కుల్దీప్ 2, సాంట్నర్ (సి)రోహిత్ (బి)సిరాజ్ 9, సోథీ (సి)రాహుల్ (బి)షమీ 9, బౌల్ట్ (నాటౌట్) 2, ఫెర్గుసన్ (సి)రాహుల్ (బి)షమీ 6, అదనం 29. (48.5ఓవర్లలో ఆలౌట్) 327పరుగులు. **వికెట్ల పతనం:** 1/30, 2/39, 3/220, 4/220, 5/295, 6/298, 7/306, 8/319, 9/321, 10/327 **బౌలింగ్:** బుమ్రా 10-1-64-1, సిరాజ్ 9-1-78-1, షమీ 9.5-0-57-7, జడేజా 10-0-63-0, కుల్దీప్ 10-0-56-1.

పోరాడి నెగ్గిన ప్రణయ్..

తొలిరౌండ్‌లోనే లక్ష్యసేన్ ఔట్

టోక్యో: జపాన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ సూపర్-500లో పురుషుల సింగిల్స్ భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ పోరాడి విజయం సాధించగా.. లక్ష్యసేన్, ప్రియాన్షు రాజ్‌వత్ ఓటమిపాలయ్యారు. 7వ సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ 22-20, 19-21, 21-17తో లీ-ఛౌక్-యు(హాంకాంగ్)పై చెమటోడ్చి నెగ్గాడు. తొలి గేమ్‌ను హోరాహోరీగా నెగ్గిన ప్రణయ్.. రెండో గేమ్‌ను విజయానికి చేరువలో చేజార్చుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌ను 21-17తో ముగించి మ్యాచ్‌ను ముగించాడు. ఇక ప్రియాన్షు రాజ్‌వత్ 15-21, 12-21తో లిన్-చెన్-హి(చైనీస్ తైపీ) చేతిలో, లక్ష్యసేన్ 17-21, 10-21తో 3వ సీడ్ కోడల్ నరొకా(జపాన్) చేతిలో ఓటమిపాలయ్యారు.

కెప్టెన్సీకి బాబర్ గుడ్ బై

లాహోర్: పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజమ్ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌లో పాకిస్తాన్ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించడంతో నిరాశకు గురైన బాబర్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించాడు. అన్ని ఫార్మాట్ల నుంచి కెప్టెన్‌గా తప్పుకుంటున్నట్టు, తన రాజీనామా లేఖను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) ట్విటర్ పంపినట్లు తెలిపాడు. "నేను అన్ని ఫార్మాట్ల నుంచీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నాను. ఇది చాలా కష్టమైన నిర్ణయం. కానీ, ఈ నిర్ణయం తీసుకునేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. కెప్టెన్‌గా తప్పుకున్నా.. ఆటగాడిగా మూడు ఫార్మాట్లలోనూ పాక్‌కు ప్రాతినిధ్యం వహిస్తాను. నా అనుభవం, అంకితభావంతో కొత్త కెప్టెన్‌కు, జట్టుకు మద్దతు ఇస్తాను. నా మీద నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినందుకు పాక్ క్రికెట్ బోర్డుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని బాబర్ ఆజమ్ పేర్కొన్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68